అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
అనతి కాలంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ పాఠకుల హృదయాలలో చెరగని ముద్రవేసుకుంటున్న మీ మా 'అక్షర విజేత' సమగ్ర తెలుగు దిన పత్రిక యందు రెండు తెలుగు రాష్ట్రాలో జిల్లాల వారీగా ఎడిషన్లను ప్రారంభిస్తున్న దిన పత్రిక అక్షర విజేత కి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలో ఈ క్రింది జిల్లాల నుంచి జిల్లా బ్యూరో ఇంచార్జీలు, స్టాఫ్ రిపోర్టర్‌లు, నియోజకవర్గ వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేఖర్లు కావలెను.
హైదరాబాద్, అదిలాబాద్, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల్, కామరెడ్డి, కరీంనగర్, కొమురంభీం, మహబూబ్‌నగర్, మంచిర్యాల, మెదక్, ములుగు, నిర్మల్, నాగర్ కర్నూల్, నారాయణ పేట్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, యాదాద్రి భువనగిరి, వనపర్తి, పెద్దపల్లి, వరంగల్ రూరల్ చిత్తూరు, కర్నూల్, విజయవాడ, గుంటూరు, శ్రీకాకుళం, నెల్లూరు, కడప, విజయనగరం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణ, ప్రకాశం, అనంతపురం, విశాఖపట్టణం
కనీస విద్యార్హత, సమకాలీన సమస్యలపై అవగాహన తెలుగు భాషపై ప్రావీణ్యం జిల్లాలో టీంను నడిపిన అనుభవం కలిగిన అభ్యర్థులు ఈ క్రింది నెంబర్‌లకు సంప్రదించగలరు. అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర
విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి: 04 సంచిక: 213 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ 12 గురువారం సెప్టెంబరు 2024 పేజీలు: 8 వెల: రూ. 6/-

# కాళోజీ క్షేత్రానికి రాజకీయ రంగు?

BRS
भारत राष्ट्रीय समिति

> కాళోజీ కళాక్షేత్రం క్రెడిట్ మాదంటే మాది అంటూ ఇరు పార్టీల నేతలు పరస్పర విమర్శలు చేసుకుంటున్నారు.2014లో మేము శంకుస్థాపన చేశాం.. అనివార్య కారణాల వల్ల పూర్తి చేయలేకపోయాం. కానీ ఆ క్రెడిట్ అంతా కాంగ్రెస్ వారి ఖాతాలో వేసుకుని ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తూ హడావుడి చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే దాస్య వినయ్ భాస్కర్ ఆరోపించారు. కేవలం రంగులు మాత్రమే వారు వేశారని విమర్శలు చేశారు. మాజీ ఎమ్మెల్యే దాస్యం విమర్శలపై తాజా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శంకుస్థాపన చేసే పదేళ్ల గడిచిన పూర్తి చేయని దద్దమ్మలు మీరు అని ఆరోపించారు. పదేళ్ల కాలంలో కేవలం రూ. 40 కోట్లు ఖర్చుపెట్టి స్కెల్టన్‌లా వదిలేసిన కాళోజీ కళాక్షేత్రాన్ని వెంటపడి పూర్తి చేశానని అంటున్నారు.

### ప్రజల మనిషి ప్రజాకవి కాళోజీ నారాయణరావు.
### అస్తిత్వ పోరాటం కోసం కలంతో గళమెత్తి గర్జించిన కాళోజీ
### రవీంద్రభారతిని మరిపించేలా నిర్మాణమైన కాళోజీ కళాక్షేత్రం
### చారిత్రక నిర్మాణం క్రెడిట్ మాదంటే మాదే అంటున్న ఇరు పార్టీలు
### మీరు పునాది వేసి వదిలేస్తే...మేము పూర్తి చేశామంటున్న కాంగ్రెస్

**హైదరాబాద్ సెప్టెంబర్ 11,** ఓరుగల్లుకు ఐకాన్‌గా నిలిచిన కాళోజీ కళాక్షేత్రం ఇప్పుడు కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ మధ్య క్రెడిట్ ఫైట్‌కు దారి తీసింది. ఈ క్రెడిట్ ఫైట్‌లో ఆ అపురూప నిర్మాణం మరోసారి హాట్ టాపిక్ గా మారింది. ఆ చారిత్రక నిర్మాణం క్రెడిట్ మాదంటే మాదే అంటూ ఇరు పార్టీల నేతలు సవాళ్లు విసురుకుంటున్నారు. అక్షర రూపం దాల్చిన ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలికను తెలిపిన గొప్ప కవి.. హక్కుల కోసం తన కలంతో గళమెత్తి నిగ్గదీసి కడిగేసిన ప్రజల మనిషి ప్రజాకవి కాళోజీ నారాయణరావు. పుట్టుక నీది ? చావు నీది. బతకంతా సమాజానిది అని మనిషి జీవిత సత్యాన్ని

మిగతా 2లో

# 262 అక్రమ నిర్మాణాల కూల్చివేత'

### 111.72 ఎకరాల ప్రభుత్వ స్థలం స్వాధీనం
### ప్రభుత్వానికి నివేదించిన హైడ్రా

కొన్ని రోజుల నుంచి హైదరాబాద్ పరిసరాల్లో ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతున్న హైడ్రా, ఇప్పటివరకు 111.72 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నట్టు వెల్లడించింది. మొత్తం 23 ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాల్లో కట్టిన 262 అనధికారిక నిర్మాణాలు కూల్చేసినట్టు ప్రభుత్వానికి నివేదించింది.

2

### చెరువులను చెరపెట్టిన వారికి
# చెరసాల తప్పదు

### కూల్చివేతలపై స్టే తెచ్చుకున్నా కోర్టుల్లో కొట్లాడుతాం
### మూసీ ఆక్రమణదారుల్లో పేదలకు పునరావాసం కల్పిస్తాం
### సీఎం రేవంత్‌రెడ్డి

2

# గాలిలో దీపంలా విద్యావ్యవస్థ

### గిరిజనుల సొమ్ము తెలంగాణ ఎన్నికలకు వాడారు
### వాల్మీకి కుంభకోణంలో కాంగ్రెస్ నేత నాగేంద్రనే కీలక సూత్రధారి
### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

కాంగ్రెస్ పాలనలో విద్యావ్యవస్థ గాలిలో దీపంలా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సార్లు లేని బడులు, లెక్చరర్లు లేని కాలేజీలు, చివరకు చాక్‌పీసులు-, డస్టర్లులేని స్కూళ్లు, అద్దె చెల్లించలేదని కాలేజీకి తాళాలు, రోడ్లపైకి విద్యార్థులు తెలంగాణలో కనిపిస్తున్నారని తెలిపారు. ఈ మేరకు ట్విట్టర్(ఎక్స్) ద్వారా కేటీఆర్ స్పందించారు.

2

# 150 మందికి ఒక్క మరుగుదొడ్డి..

### కళాశాలలో 90 మంది బాలికలు, 60 మంది బాలురు, 15 మందికి అధ్యాపకులు

2

# 9 నెలల్లో 76 వేల కోట్ల అప్పు

### గత ప్రభుత్వంపై చేసిన అప్పులపై కాంగ్రెస్ విమర్శలు
### ఇప్పుడు మీరు చేస్తుందేమంటున్న బీఆర్ఎస్
### సోషల్ మీడియాలో అప్పుల చిట్టా
### నెలలు, తేదీలతో సహా ఎప్పుడెప్పుడు ఎంతెంత అప్పు తీసుకున్నారనేది పోస్టులు

**హైదరాబాద్, సెప్టెంబర్ 11,** తెలంగాణ ఏర్పడిన పదేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. రెండు సార్లు బీఆర్ఎస్ పార్టీనే అధికారం చేపట్టగా.. మూడోసారి కాంగ్రెస్ సర్కార్ అధికారం రుచిచూసింది. అయితే.. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్.. బీఆర్ఎస్ పార్టీపై తీవ్ర విమర్శలు, సంచలన ఆరోపణలు చేస్తూనే ఉంది. అందులో ముఖ్యంగా అప్పుల విషయంలో.. నిత్యం విమర్శిస్తూనే ఉంది. మిగులు బడ్జెట్ రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణను.. అప్పుల కుప్పగా మార్చేశారని దుయ్యబడుతూనే ఉంది. రాష్ట్రంలో చేపట్టిన ప్రతి పనిలో అవినీతి చేసిందని.. లక్షల కోట్లు అప్పు చేసి ప్రజలపై తీవ్ర భారం వేసిందంటూ విమర్శలు చేస్తోంది. కేసీఆర్ సర్కార్ చేసిన అడ్డగోలు అప్పులకు.. రాష్ట్రంలో వచ్చే ఆదాయం వడ్డీ కట్టేందుకే సరిపోతుదంటూ సీఎం రేవంత్ రెడ్డి పలుమార్లు విమర్శలు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 9 నెల్లో చేసిన అప్పుల చిట్టా పద్దుపై సోషల్ మీడియాలో పోస్టులు తెగ వైరల్ అవుతున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పుల గురించి పదే పదే ప్రస్తావించే సీఎం రేవంత్ రెడ్డి.. 9 నెలల్లోనే.. ఏకంగా 75,995 వేల కోట్ల అప్పు చేసినట్టుగా బీఆర్ఎస్ శ్రేణులు ఆరోపిస్తున్నాయి. నెలలు, తేదీలతో సహా ఎప్పుడెప్పుడు ఎంతెంత అప్పు తీసుకున్నారనేది సోషల్ మీడియాలో క్లియర్‌గా పోస్టుల రూపంలో పేర్కొంటున్నారు. ఇప్పటికే.. జులైలో జులైలో రూ.7000 కోట్లు, ఆగస్టులో రూ.6000 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం అప్పు చేయగా.. సెప్టెంబర్ 3వ తేదీన 1000 కోట్లు అప్పు తీసుకుంది. కాగా.. ఈరోజు (సెప్టెంబర్ 11న) మరో 1500 కోట్లు అప్పు చేయనున్నట్టు వార్తలు

మిగతా 2లో

### ఉపఎన్నికలు
# తథ్యం!

### హైకోర్టు తీర్పుపై వెంటనే చర్యలు చేపట్టాలి
### బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకానంద
### హైకోర్టు తీర్పు కాపీ అసెంబ్లీ కార్యదర్శికి అందజేత

పార్టీ ఫిరాయింపునకు పాల్పడి కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు ఖాయమని ఆ పార్టీ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకానంద చెప్పారు.

2

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## 9 నెలల్లో 76 వేల కోట్ల అప్పు ?

వైరల్ అవుతున్నాయి. అయితే.. ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు రేవంత్ సర్కార్ మొత్తం రూ.75,995 కోట్లు అప్పు చేసినట్టు చెప్తున్నారు. అందులో కేవలం బాండ్లు తాకట్టు పెట్టే రూ.46,118 కోట్లు అప్పు చేసినట్టుగా పేర్కొంటున్నారు. ఇక మిగతా రూ.29,877 కోట్లు వివిధ కార్పొరేషన్ల నుంచి అప్పు తీసుకున్నట్టు చెప్తున్నారు. అయితే.. ఇప్పుడు తాజాగా తీసుకొనున్న 1500 కోట్లు కూడా బాండ్ల వేలం ద్వారానే ఆర్బీఐ నుంచి తీసుకోనుందని పోస్టులు పెడుతున్నారు.డిసెంబర్ 07 కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరగా.. డిసెంబర్ 12వ తేదీ నుంచి రేవంత్ ప్రభుత్వ అప్పులు చేయటం మొదలు పెట్టిందంటూ పోస్టులు పెడుతున్న బీఆర్ఎస్ శ్రేణులు.. అప్పటి నుంచి ఈరోజు వరకు రేవంత్ సర్కార్ చేసిన అప్పుల చిట్టా పద్దును సోషల్ మీడియాలో పెడుతున్నారు. మరి ఈ చిట్టా పద్దులో ఎంత వరకు నిజముందనేది తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలే చెప్పాలి మరి..!

## 150 మందికి ఒక్క మరుగుదొడ్డి..

### కళాశాలలో 90 మంది బాలికలు, 60 మంది బాలురు

### 15 మందికి అధ్యాపకులు

**మద్దూరు  సెప్టెంబర్ 11 :** సిద్దిపేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒకే ఒక్క మరుగుదొడ్డి ఉన్నది. దీంతో విద్యార్థినులు చెప్పుకోలేని బాధను అనుభవిస్తున్నారు. కళాశాలలో 150 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఇందులో 90 మంది బాలికలు, 60 మంది బాలురు ఉన్నారు. వీరికి తోడు 15 మంది అధ్యాపకులు ఉన్నారు. వీరందరికీ కలిపి కళాశాల ఆవరణలో ఒకే ఒక్క మరుగుదొడ్డి ఉంది. దీంతో విరామ సమయంలో బాలికలు మరుగుదొడ్డి వద్ద క్యూలైన్ కట్టడం నిత్యకృత్యమైంది. బాలురు, అధ్యాపకులు మాత్రం ఆరుబయటకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. ఉన్న ఒక్క మరుగుదొడ్డి సైతం శిథిలావస్థకు చేరింది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మరుగుదొడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసినా పనులు చేసేందుకు కాంట్రాక్టర్ ముందుకు రాకపోవడంతో నిధులు వెనక్కి పోయాయి. మరిన్ని మరుగుదొడ్లను నిర్మించి తమ ఇబ్బందులు తీర్చాలని విద్యార్థులు కోరుతున్నారు.

## ఉపఎన్నికలు తథ్యం!

**హైదరాబాద్, సెప్టెంబర్ 11 :** పార్టీ ఫిరాయింపునకు పాల్పడి కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు ఖాయమని ఆ పార్టీ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకానంద చెప్పారు. ఆ పది స్థానాల్లో మళ్లీ బీఆర్ఎస్ అభ్యర్థులు ఘన విజయం సాధిస్తారని ధీమా వ్యక్తంచేశారు. ఫిరాయింపునకు పాల్పడిన ఎమ్మెల్యేల అనర్హతపై నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు ఇచ్చిన తీర్పు కాపీని వారు బుధవారం అసెంబ్లీ కార్యదర్శి నర్సింహాచార్యులకు అందించారు. అనంతరం వారిద్దరూ తెలంగాణ భవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ.. శాసనసభా వ్యవహారాలశాఖ మంత్రి డీ శ్రీధర్‌బాబు హైకోర్టు తీర్పును వక్రీకరిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలు ఉప ఎన్నికలు వస్తాయన్న భయంతో గజగజ వణుకుతున్నారని కౌశిక్‌రెడ్డి చెప్పారు.

పూటకో పార్టీ మారే దానం నాగేందర్ శాశ్వతంగా మాజీ ఎమ్మెల్యేగా మిగిలిపోతాడని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కడియం శ్రీహరి పచ్చి మోసగాడని, పొద్దున కేసీఆర్ దగ్గర ఎన్నికల ఖర్చుకు డబ్బు తీసుకుని వెళ్లి సాయంత్రం కాంగ్రెస్ పార్టీలో చేరాడని ఆరోపించారు. ఉప ఎన్నికల్లో కడియం శ్రీహరి స్టేషన్ ఘన్‌పూర్‌లో డిపాజిట్ తెచ్చుకోవాలని సవాల్ విసిరారు. అరికెపూడి గాంధీ కాంగ్రెస్ కండువా కప్పుకోలేదంటూ మాట మారుస్తున్నారని దుయ్యబట్టారు. ఫిరాయింపునకు పాల్పడిన ఎమ్మెల్యేలందరూ స్పీకర్ నిర్ణయం కోసం ఆగకుండా తమ పదవులకు రాజీనామాచేసి ఉప ఎన్నికలు ఎదుర్కోవాలని సవాల్ చేశారు.

ఆ ఏడుగురు పై పిటిషన్ పెండింగ్‌లో ఉంది: వివేకానంద కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన మరో ఏడుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ తాము ఇచ్చిన పిటిషన్ స్పీకర్ కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్నదని ఎమ్మెల్యే కేపీ వివేకానంద చెప్పారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత విషయంలో కాలయాపన చేయొద్దని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని గుర్తుచేశారు. పీఏసీ చైర్మన్ విషయంలో ఏ నిబంధనలు పాటించారో శ్రీధర్‌బాబు చెప్పాలని డిమాండ్ చేశారు. పీఏసీకి 14 మంది నామినేషన్ వేస్తే ఎన్నికలు నిర్వహించకుండా.. అరికెపూడి గాంధీతో దొంగచాటుగా నామినేషన్ వేయించి ఎంపిక చేశారని విమర్శించారు. కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను సీఎం రేవంత్‌రెడ్డి మోసం చేశారని, తడిబట్టతో వారి గొంతు కోశారని విమర్శించారు.

## కాళోజీ కళాక్షేత్రానికి రాజకీయ రంగు ?

తన కవితల ద్వారా వివరించిన మహనీయుడు, వైతాళికుడు కాళోజి.తెలంగాణ అస్తిత్వ పోరాటం కోసం తన కలంతో గళమెత్తి గర్జించిన కాళోజీ నారాయణరావు జ్ఞాపకార్థం హనుమకొండలో అపురూప నిర్మాణం రూపుదిద్దుకుంది. రవీంద్రభారతిని మరిపించేలా నిర్మాణమైన కాళోజీ కళాక్షేత్రం ఇప్పుడు ప్రజల చేత ప్రశంసలు అందుకుంటుంది. ఆ నిర్మాణం చూసి ఓరుగల్లు ప్రజలంతా వాహ్ అంటున్నారు. ఓరుగల్లు కు ఐకాన్ గా నిలిచిన ఈ భారీ నిర్మాణం ఇప్పుడు కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధానికి దారి తీసింది. కాలోజీ కళాక్షేత్రం క్రెడిట్ మాదంటే మాది అంటూ ఇరు పార్టీల నేతలు పరస్పర విమర్శలు చేసుకుంటున్నారు.2014లో మేము శంకుస్థాపన చేశాం.. అనివార్య కారణాల వల్ల పూర్తి చేయలేకపోయాం. కానీ ఆ క్రెడిట్ అంతా కాంగ్రెస్ వారి ఖాతాలో వేసుకుని ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తూ హడావుడి చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే దాస్య వినయ్ భాస్కర్ ఆరోపించారు. కేవలం రంగులు మాత్రమే వారు వేశారని విమర్శలు చేశారు. మాజీ ఎమ్మెల్యే దాస్యం విమర్శలపై తాజా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శంకుస్థాపన చేసే పదేళ్లు గడిచిన పూర్తి చేయని దద్దమ్మలు మీరు అని ఆరోపించారు. పదేళ్ల కాలంలో కేవలం రూ. 40 కోట్లు ఖర్చుపెట్టి స్కెల్టన్ లా వదిలేసిన కాళోజీ కళాక్షేత్రాన్ని వెంటపడి పూర్తి చేశానని అంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో అదనంగా మరో రూ. 45 కోట్ల నిధులు తీసుకొచ్చి కేవలం 8 నెలల వ్యవధిలోనే కాళోజీ కళాక్షేత్రం పూర్తిచేసి ప్రజలకు అంకితం ఇవ్వబోతున్నానని నాయిని అన్నారు.. వినయ్ భాస్కర్ రాజకీయ జీవితమంతా కబ్జాలు, కమిషన్లు తప్పా, ప్రజలకు ఏం చేశాడో బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. అంతేకాదు అబద్ధాలు ఆడడంలో ఆయనను మించిన వారు లేరు. ఇదే కళాక్షేత్రంలో దాస్యంకు నట విరాట పరాటా గోకర్ణ అనే అవార్డు ఇవ్వాలని సీఎంకు సిఫారసు చేస్తానని ఎమ్మెల్యే నాయిని అన్నారు.అయితే కాళోజీ కళాక్షేత్రం వివాదంపై ఓరుగల్లు ప్రజలు, ప్రజాప్రతినిధులు, మేధావులు విద్యావేత్తలు, కళాకారులు బిన్న అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. సరిగ్గా పదేళ్ల క్రితం 2014 సెప్టెంబర్ 9వ తేదీన కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ హనుమకొండలో కాళోజీ కళాక్షేత్ర నిర్మాణానికి పునాది రాయి వేశారు. పదేళ్లు గడిచిన కాలేజీ కళాక్షేత్ర నిర్మాణాన్ని 50% శాతం కూడా పూర్తి చేయలేదు. అసంపూర్తిగా మిగిలిపోయిన కాళోజీ కళాక్షేత్రం అనేక విమర్శలు మూటకట్టుకుంది. నేతలపై అనేక విమర్శలు వెల్లువెత్తాయి. దీని తర్వాత మొదలుపెట్టిన అనేక నిర్మాణాలు పూర్తయ్యాయి. అందులో ప్రభుత్వ కార్యకలాపాలు కూడా నిర్వహిస్తున్నారు. కానీ కాళోజీ కళాక్షేత్రం ఎందుకు పూర్తి చేయడం లేదనే విమర్శలు వెల్లు వెత్తాయి.అధికారంలోకి వచ్చిన వెంటనే వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కాలోజీ కళాక్షేత్రం వెంటపడి దానికి ఒక రూపం తీసుకొచ్చారని ఆయనను ఓరుగల్లు మేధావులు కళాకారులు ప్రశంసిస్తున్నారు.

## ఇప్పటివరకు 262 అక్రమ నిర్మాణాల కూల్చివేత'

హైదరాబాద్: కొన్ని రోజుల నుంచి హైదరాబాద్ పరిసరాల్లో ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతున్న హైడ్రా, ఇప్పటివరకు 111.72 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నట్టు వెల్లడించింది. మొత్తం 23 ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాల్లో కట్టిన 262 అనధికారిక నిర్మాణాలు కూల్చేసినట్టు ప్రభుత్వానికి నివేదించింది. అన్యక్రాంతమైన ప్రభుత్వ భూములను, చెరువులను పరిరక్షించేందుకు రంగంలోకి దిగిన హైడ్రా, ఆక్రమణదారుల నుంచి ఇప్పటి వరకు వంద ఎకరాలకుపైగా ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించింది. జీహెచ్ఎంసీ పరిధిలో మొత్తం 23 ప్రాంతాల్లో 262 అనధికారిక నిర్మాణాలను కూల్చివేసి 111.72 ఎకరాల స్థలాన్ని పరిరక్షించినట్లు ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. హైడ్రా గత రెండు నెలలుగా చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో అక్రమ నిర్మాణాల పనిపడుతున్న హైడ్రా, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాలను ఎక్కడా ఉపేక్షించకుండా నేలమట్టం చేస్తోంది. రాంనగర్ మణెమ్మ గల్లీలో 3, గగన్ పహాడ్ అప్పా చెరువులో 14, అమీన్?పూర్ పెద్ద చెరువు పరిధిలో 24, మాదాపూర్ సున్నం చెరువులో 42, దుండిగల్ కత్వా చెరువు పరిధిలో 13 అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేసినట్లు హైడ్రా వెల్లడించింది. అత్యధికంగా అమీన్?పూర్?లో 51 ఎకరాలు, మాదాపూర్ సున్నం చెరువులో 10 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకున్నట్లు హైడ్రా పేర్కొంది.

## గాలిలో దీపంలా విద్యావ్యవస్థ

హైదరాబాద్: కాంగ్రెస్ పాలనలో విద్యావ్యవస్థ గాలిలో దీపంలా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సార్లు లేని బడులు, లెక్చరర్లు లేని కాలేజీలు, చివరకు చాక్‌పీసులు–, డస్టర్లులేని స్కూళ్లు, అద్దె చెల్లించలేదని కాలేజీకి తాళాలు, రోడ్లపైకి విద్యార్థులు తెలంగాణలో కనిపిస్తున్నారని తెలిపారు. ఈ మేరకు ట్విట్టర్(ఎక్స్) ద్వారా కేటీఆర్ స్పందించారు. తెలంగాణలో విద్యావ్యవస్థలో ఉన్న సమస్యలకు సంబంధించిన పలు వార్త కథనాలను షేర్ చేశారు. పదుల సంఖ్యలో ఢిల్లీకి చక్కర్లు కొట్టే ముఖ్యమంత్రి మీ సొంత నియోజకవర్గంలో అధ్యాపకులు లేక విద్యార్థులు టీసీలు తీసుకుని వెళ్లిపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాల్మీకీ స్కామ్ పైసలే తెలంగాణ కాంగ్రెస్ మొన్న లోక్‌సభ ఎన్నికల్లో వాడిందని ముందు నుంచి తాము అన్నదే నిజమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. వాల్మీకి కుంభకోణంలో కాంగ్రెస్ నేత, కర్ణాటక మాజీ మంత్రి బీ నాగేంద్రనే కీలక సూత్రధారి అని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తన చార్జిషీట్‌లో నిర్ధారించిందని కేటీఆర్ అన్నారు. ఆ సొమ్ము తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మొన్న లోక్‌సభ ఎన్నికల ఫండింగ్ కోసం ఉపయోగించిందని పేర్కొన్నారు దర్యాప్తు సంస్థలు వాల్మీకి స్కామ్ నిజాలు నిగ్గుతేల్చాలని, దోషులను కఠినంగా శిక్షించాలని విజ్ఞప్తి చేశారు. 'మంచినీళ్లను కూడా వదలని జూటా కాంగ్రెస్' అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ రాజ్యంలో ప్రతి పేదవాడి బతుకు ఆగమవుతోందని విమర్శించారు. కేసీఆర్ ప్రృభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలన్నింటినీ వరుసగా ర్దు చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం మంచినీళ్ల పథకానికి కూడా తూట్లు పొడిచిందని ధ్వజమెత్తారు. గృహజ్యోతి పథకానికి తూట్లు పొడిచిన కాంగ్రెస్ బీఆర్ఎస్ హయాంలో అమలు చేసిన 20 వేల లీటర్ల ఉచిత మంచి నీటి పథకంపై కూడా కుట్రలు చేసిందని ఆరోపించారు.

# చెరువులను చెరపెట్టిన వారకి చెరసాల తప్పదు

**హైదరాబాద్:** చెరువులు చెరపట్టిన వారికి చెరసాల తప్పదని ఘాటుగా ఇవాళ హెచ్చరించారు. కబ్జాదారులు ఎంత గొప్ప వ్యక్తులైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మూసీ ఆక్రమణదారుల్లో పేదలకు పునరావాసం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. హైదరాబాద్ తెలంగాణ పోలీస్ అకాడమీలో జరిగిన శిక్షణ పొందిన ఎస్సైల పాసింగ్ అవుట్ పరేడ్‌కు ముఖ్య అతిథిగా హాజరైన సీఎం, ఈమేరకు ఆక్రమణలపై ఘాటుగా స్పందించారు.కూల్చివేతలపై స్టే తెచ్చుకున్నా కోర్టుల్లో కొట్లాడుతామని రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ కాలుష్యం నల్గొండకు చేరుతోందని, ఆ కాలుష్యాన్ని నియంత్రించాలని తెలిపారు. ఆక్రమణలు తొలగించి మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి చేస్తామని, మూసీ పరివాహక ప్రాంతంలో పేదల ఆక్రమణలు ఉన్నాయని చెప్పారు. పేదల పట్ల ప్రభుత్వం మానవతా ధోరణితో వ్యవహరిస్తుందని, 11 వేల మంది బాధితులకు 2 పడక గదుల ఇళ్లు ఇస్తామని ప్రకటించారు.తెలంగాణ పోలీస్ అకాడమీలో ఇవాళ సబ్ ఇన్‌స్పెక్టర్ల మూడో బ్యాచ్ పాసింగ్ అవుట్ పరేడ్?కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అకాడమీలో శిక్షణలో మెరుగైన ప్రదర్శన చేసిన వారికి సీఎం మెడల్స్ అందించారు. పోలీస్ స్కూల్ ఏర్పాటుకు 50 ఎకరాలు కేటాయిస్తామని, రాబోయే రెండేళ్లలో పోలీస్ స్కూల్ ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. పోలీసు సిబ్బంది పిల్లలు ఒకేచోట చదువుకోవాలని సూచించారు. అంతకముందు పోలీస్ విభాగం తరఫున 11 కోట్ల 6 లక్షల 83 వేల 571 రూపాయలను ముఖ్యమంత్రి సహాయనిధికి ఉన్నతాధికారులు ప్రకటించారు. ఈ సందర్భంగా డీజీపీ జితేందర్, శివధర్ రెడ్డి తదితరులు రేవంత్‌రెడ్డికి చెక్‌ను అందజేశారు.డ్రైనేజీని గండిపేటలో కలుపుతున్నారని సీఎం రేవంత్ ఆరోపించారు. గండిపేట జలాలు నగర ప్రజల తాగునీటికి వాడుతున్నామని చెప్పారు. నాలాల ఆక్రమణలతో ఉప్పెనలా వరదలు వస్తున్నాయని, వరదలు వస్తే పేదల ఇళ్లు మునుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువులను ఆక్రమణల నుంచి విడిపించేందుకే హైడ్రా ఏర్పాటు చేశామని, ఆక్రమణలను వదిలి గౌరవంగా తప్పుకోండని సూచించారు. ఆక్రమణలను కూల్చే బాధ్యత తీసుకుంటానని స్పష్టం చేశారు. గతంలో ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం ఎదురుచూసే పరిస్థితి ఉందని, ప్రస్తుత ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లు వరుసగా ఇస్తోందని చెప్పారు. అన్ని నోటిఫికేషన్లు ఒకేసారి ఇస్తే ఇబ్బందవుతుందని వాయిదా వేయాలని కోరారు. గ్రూప్–2 పరీక్షలు వాయిదా వేసి నిరుద్యోగులకు అనుకూల నిర్ణయం తీసుకున్నాం. సైబర్, గంజాయి నేరాలను ఉక్కుపాదంతో అణచివేయాలి. త్యాగాలతో సాధించుకున్న తెలంగాణలో వ్యసనాలకు తావు లేదు. కులవృత్తులతో పాటు చేతి వృత్తులను బలోపేతం చేస్తున్నాం. వ్యవసాయం దండగ కాదు, పండుగ అని నిరూపించాం

547 సబ్ ఇన్‌స్పెక్టర్ల పాసింగ్ అవుట్ పరేడ్ : పాసింగ్ అవుట్ పరేడ్‌కు ట్రైనింగ్ పూర్తి చేసుకున్న మొత్తం 547 సబ్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు. వీరిలో 145 మంది మహిళా ఎస్సైలు, 402 మంది పురుషులు ఉన్నారు. 547 శిక్షణ ఉద్యోగుల్లో 401 మంది సివిల్? ఎస్సైలు ఉన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న 547 మందిలో 472 మంది గ్రాడ్యుయేట్స్?, 75 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్స్ ఉన్నారు. వీరిలో 248 మంది బీటెక్? బ్యాక్ గ్రౌండ్ నుంచి వచ్చారు. పాసింగ్ అవుట్ పరేడ్ కమాండర్‌గా మహిళా ఎస్ఐ భాగ్యశ్రీ పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# నిత్య విద్యార్థిగా ఉంటేనే దేశం అభివృద్ధి

### ప్రతీ విద్యార్థికి జీవితం లో గోల్ ఉండాల్ని

### సమాజానికి రోల్ మోడల్ గా ఆడపిల్లలు తయారు కావాలి

### కేఎల్ఆర్

**అక్షర విజేత మహేశ్వరం** ప్రభుత్వ బడులు, వసతి గృహాల్లో చదివే విద్యార్థులు సమాజానికి ఆదర్శంగా నిలవాలని మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, ఆకాంక్షించారు. చేవేళ్ల మండలం తోలుకట్ట గ్రామంలోని బీసీ వెల్ఫేర్ హాస్టల్ లో విద్యార్థినులతో మమేకం అయ్యారు. తన లీడ్ ఇండియా స్వచ్ఛంద సంస్థ ద్వారా లక్షలాది మంది విద్యార్థులకు (గోల్ – రోల్) ఉన్నత విలువలతో కూడిన జీవితంపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నారు కేఎల్ఆర్. ఈ సందర్భంగా కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, మాట్లాడుతూ... మాజీ రాష్ట్రపతి, దివంగత ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తితో చదువువే ఆయుధం.. ప్రపంచాన్ని అన్ని రంగాల్లో జయించాలన్నా.. విద్యతోనే సాధ్యమని చెప్పారు. విద్యార్థి దశలో లక్ష్యం పెట్టుకుని ముందుకు సాగితే విజయం మీ సొంతం అవుతుందని వారిలో స్ఫూర్తి నింపారు కిచ్చెన్నగారు. ఈకార్యక్రమంలో బీసీ (గర్ల్స్) హాస్టల్ హెడ్ మాస్టర్ సహా సిబ్బంది పాల్గొని కేఎల్ఆర్ సంస్థ చేస్తున్న లీడ్ ఇండియా ప్రోగ్రాంను అభినందించారు.

MJPT BCWR SCHOOL (G)

---

## పిచ్చికుక్కలు స్వైరవిహారం

### బయటికి వెళ్లాలంటే భయపడుతున్న పట్టణ ప్రజలు

### మున్సిపాలిటీ అధికారులు సమస్యల పరిష్కరించాలి

**తిరుమల సదానందం కౌన్సిలర్ 1** నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో పిచ్చికుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి.. పిచ్చి కుక్కలు వలన తల్లిదండ్రులు వారి పిల్లలను బయటికి పంపాలంటే భయాందోళనకు గురవుతున్నారు.. అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని జీవించాల్సిన అవసరం నర్సంపేట పట్టణంలోని 1వ వార్డులో నెలకొంది...కుక్కలు మరియు పందులతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. కానీ మూడు నెలల క్రితమే కుక్కలను పట్టడం జరిగింది..అని మున్సిపల్ బిల్లులో 5 లక్షల రూపాయలు పెట్టుకోవడం జరిగింది..1వ వార్డులో మాత్రం ఒక పిచ్చికుక్కని పట్టుకున్న దాఖలాలు మాత్రం లేదు. ఈ పిచ్చికుక్కల బెడద నుండి మమ్మల్ని కాపాడాలంటూ స్థానిక ప్రజలు మొరపెట్టుకోవడం జరుగుతుంది.. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు కళ్ళు తెరిచి వార్డులో ఉన్న సమస్యల పట్ల దృష్టిస్తారించాలని కోరుతున్నాను..

---

# గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలి

### ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ సర్పంచ్ రజిత రమేష్

**అక్షర విజేత గజ్వేల్ :** ఆది దేవుడిగా భక్తుల నిరాజనాలు అందుకునే వినాయకుడి ఆశీస్సులతోతిగుల్ నర్సపూర్ గ్రామ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని గ్రామ మాజీ సర్పంచ్ రజిత రమేష్ అన్నారు. జగదేవపూర్ మండల పరిధిలోని శ్రీ కొండపోచమ్మ దేవాలయం వద్ద శ్రీ విఘ్నేశ్వర స్వామి నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన గణపతి అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం కొండపోచమ్మ దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమన్ని తిగుల్ నర్సాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ రజిత రమేష్ ప్రారంభించారు. అంతకు ముందు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవరాత్రులను గ్రామస్తులు భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలన్నారు. వినాయకుడి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని పంటలు బాగా పండాలని స్వామివారిని కోరుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు స్వామి, గణపతి అసోసియేషన్ సభ్యులుచంద్రారెడ్డి,పోషిరెడ్డి,మహిపాల్,కార్తీక్,అజయ్,అమరేందర్ ,అనిల్,రాజు విజయ్,ప్రవీణ్,సత్తిష్,కిషోర్,నర్సింలు, శ్రీను, సురేందర్, ప్రసాద్,అబ్బు, శ్రవణ్,యాదగిరి, నాగరాజు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

---

## వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకొనుటకు వివరాలు సేకరించాలి

### వారాంతపు సమీక్ష సమావేశం

**అక్షరవిజేత,చారకొండ:** ఈజీఎస్,పంచాయతీ కార్యదర్శులతో బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో వారాంతపు సమీక్ష సమావేశం ఎంపీడీవో ఎండి ఇసాక్ హుస్సేన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో ఎంపీడీవో మాట్లాడుతూ స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమం ప్రణాళిక తయారు చేయాలని,వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకొనుటకు గ్రామాలలో అర్హులైన లబ్ధిదారుల వివరాలను సేకరించాలని అధికారులను కోరారు. అదేవిధంగా గ్రామాలలోని కూడలిలలో వర్షాల కారణంగా పేరుకుపోయిన చెత్తను,మట్టిని మురికికాలువల నుండి సిబ్బందితో తొలగించాలని సూచించారు. త్రాగునీటి సమస్య లో అంతరాయం కలుగకుండా చూసుకోవాలని,ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులను ఎప్పటికప్పుడు కడిగించి క్లోరినేషన్ చేయించాలని,గ్రామాలలో వీధి దీపాల నిర్వహణలో సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని,ఎన్ ఎల్ ఎం సందర్శనలో భాగంగా ఈజీఎస్ పనుల అన్ని రికార్డులను, వర్క్ ఫైల్స్ ను,ఇతర పనులు చేయుటకు అధికారులకు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీ ఓ వెంకటేష్, ఏపీవో లక్ష్మయ్య,గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,టీఏలు,ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

MOHAMMAD SHAREEF Areefa Afsana

---

## గోమాత సేవలో కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి

**అక్షర విజేత మహేశ్వరం** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట కార్పొరేషన్ 28వ డివిజన్ లో వినాయకుడికి పూజనిమజ్జనాల్లో జాగ్రత్తలు పాటించాలి,వినాయక నిమజ్జనాల్లో పోలీసు శాఖ నియమ నిబంధనలు పాటించాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, విజ్ఞప్తి చేశారు. ఇవాళ బడంగ్ పేట కార్పొరేషన్ 28వ డివిజన్ లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బంగారి అశోక్ ఏర్పాటు చేసిన చవితి ఉత్సవాలు అన్నదాన కార్యక్రమంలో కేఎల్ఆర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, మాట్లాడుతూ... నవరాత్రి ఉత్సవాల పూజలతో యావత్ దేశంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొందన్నారు. అనంతరం గోశాలలో ఉన్న గోమాతకు పూజ చేశారు. మద్యం సేవించి, మత్తు పదార్థాలతో నిమజ్జనాలకు రావొద్దన్న పోలీస్ నిబంధనలు పాటించాలని కేఎల్ఆర్, కోరారు. బడంగ్ పేట కార్పొరేషన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను ప్రారంభించిన ఎమ్మెల్యే బాలు నాయక్

**అక్షరవిజేత, దేవరకొండ టౌన్** దేవరకొండలోని 8వ వార్డు గాంధీనగర్ టీటీడీ కళ్యాణ మండపం, 10వ వార్డు అయ్యప్పనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన 100 కేవీ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు ఎమ్మెల్యే బాలునాయక్ ప్రారంభించారు. పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా గృహాలకు మరింత నాణ్యమైన విద్యుత్ అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ ఆలంపల్లి నర్సింహా, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు యునుస్, పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్

అక్షర విజేత, నిజామాబాద్ సిటి : నగరంలోని 35వ డివిజన్ లో పలుచోట్ల వినాయక మండపాలకు అన్నదాన కార్యక్రమాలలో పాల్గొని తన వంతు సేవ చేస్కోవడం జరిగిందని కార్పొరేటర్ ఎర్రం సుధీర్ పేర్కొన్నారు. శ్రీ చైతన్య గణేష్ మండలి (పంబౌడి), జై భజరంగా యూత్ గణేష్ మండలి (హమాల్వాడి), శ్రీ శివాజీ గణేష్ మండలి (నాందేవ్వాడ), మేరు సంగం గణేష్ మండలి (నాందేవ్వాడ) ఆయన పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# పద్మశాలి గణేష్ ఉత్సవ సమితి పూజా కార్యక్రమంలో పాల్గొన్న నగేష్ శెట్కార్.

పద్మశాలి
ర.నెం. 721/2010

అక్షర విజేత సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్.

నారాయణఖేడ్ పట్టణ శివారులో గల మార్కండేయ భవన్లో ఏర్పాటుచేసిన పద్మశాలి గణేష్ ఉత్సవ సమితి వినాయక ఉత్సాహ్ లో ఐదవ రోజు ఆయన బుధవారం నాడు ప్రణాళిక సంఘం మాజీ అధ్యక్షులు నగేష్ షెట్కర్ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా సామూహిక సత్యనారాయణ వ్రతము, వినాయకుడికి అభిషేకము, మహా హారతి కార్యక్రమం నిర్వహించడం జరిగినది. పూజా కార్యక్రమం తర్వాత పద్మశాలి ఉత్సవ కమిటీ సభ్యులకు నగేష్ శెట్కార్ ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో చిప్ప అనంతం, గున్నాల నర్సింలు, నక్క నర్సింలు, సోమ రాములు, యువజన సంఘం జనరల్ సెక్రటరీ గోస్ కే శ్రీనివాస్, సోమసిద్దూ, గుండు శివకుమార్, కోశాధికారి బాయిని శ్రీనివాస్, దుర్గం సతీష్, నర్సింలు, రమేష్, మల్లేశం, సాయి, శ్రీనివాస్, శంకరన్న పాల్గొన్నారు.

# పలు వినాయక మండపాలను దర్శించుకున్న వైస్ చైర్మన్ నరసింహ గౌడ్

**అక్షర విజేత పటాన్చెరు** అమిన్ పూర్ మున్సిపాలిటీ లోని పలు వినాయక మండపాలను అమిన్పూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహ్ గౌడ్ దర్శించుకున్నారు. సాయి భవాని కాలనీ, బీరంగూడ కమాన్ లలో ఏర్పాటుచేసిన వినాయక మండపాలను ఆయన దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితిని పురస్కరించుకొని పెద్ద ఎత్తున ఉత్సవాలను నిర్వహించుకుంటున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఆ గణనాథుని ఆశీస్సులతో ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన కోరారు. నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాలను వడ్డించారు. ఈ సందర్భంగా మండప నిర్వాహకులు మరియు కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ ను ఘనంగా సన్మానించారు. య%శ్రీశ్రీ% దర్శించుకున్న ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ ముఖ్య నాయకులు లింగం గౌడ్, భాస్కర్ రెడ్డి, రాములు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మండపాలను పరిశీలించిన సీఐ నీలం రవి

**అక్షర విజేత మల్యాల కొండగట్టు**గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మల్యాల మండల కేంద్రంలో గణేష్ మండపాలను బుధవారం సిఐ నీలం రవి పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు నిబంధనలు పాటించాలని మండపం వద్ద అందుబాటులో ఎప్పుడూ ఒకరు ఉండాలని తెలిపారు.

బస్ షెల్టర్ - మల్యాల

# కోఠిమహిళా విశ్వవిద్యాలయానికి చాకలి ఐలమ్మ పేరు పెట్టడం హర్షణీయం

### చిట్యాల ఐలమ్మ ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్

**అక్షర విజేత గజ్వేల్ :** భూమి కోసం భుక్తి కోసం ప్రజల విముక్తి కోసం నిజాం దొరలను ఎదురించి దొరల గడీలను గడగడలాడించిన తెలంగాణ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పేరును రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ లోని కోఠి మహిళా విశ్వవిద్యాలయానికి పెట్టడం హర్షణీయమని నూతనంగా ఎన్నికైన చిట్యాల ఐలమ్మ ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గజ్వేల్ నియోజకవర్గ రజక సంఘం రాచమల్ల ఎల్లేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన జగదేవ్ పూర్ లో స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ తెలంగాణ పోరాట వీరవనిత చాకలి ఐలమ్మకు సమాజంలో సముచితమైన స్థానం దక్కడం చరిత్రలో మహనీయులను గౌరవించుకోవడమేనని హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం హయాంలో ఐలమ్మ జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహిస్తుండగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోఠి మహిళా విశ్వవిద్యాలయానికి ఐలమ్మ పేరు పెట్టడం ఎంతో చారిత్రాత్మక నిర్ణయమని కొనియాడారు. ఈ క్రమంలో సాహసోపేత నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం చేయాలని రాష్ట్రంలోని రజక సంఘాల నాయకులకు ఆయన విజ్ఞప్తి చేశారు . అదేవిధంగా ఈ నెల 26వ తేదీన హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో జరిగే ఐలమ్మ జయంతి ఉత్సవాలకు ప్రజలు మేధావులు, కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆయనతో పాటు సమావేశంలో తెలంగాణ రాష్ట్ర రజక వ్యాపారా సంఘాల కన్వీనర్ నమిలె నర్సింలు, మండల రజక సంఘం నాయకులు అక్కారం నర్సింలు, వడ్లకొండ శ్రీనివాస్, రాచకొండ యాదగిరి, బాల్ నర్సయ్య, సీతయ్య, రాచమల్ల నర్సింలు, పాండు, అక్కరాజు రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

CHAKALI ILLAMM
(in commemoration of her 39th death anniversary)
the voice of the
DATE: SEP 10th 2024 (TUESDAY) @ 6:30 PM
VENUE: RAVINDRA BHARATHI, Saifabad-Khairatabad, Hyderabad.

# పలు కుటుంబాలను పరామర్శించిన డిసిసి అధ్యక్షుడు మానాల

**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :** ఆర్మూర్ నియోజకవర్గంలో తన రాజకీయ గురువు రాందాస్ పరమపదించడంతో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి బుధవారం వారి కుమారుడైన సీఏ రాజశేఖర్ ను తన స్వగృహంలో పరామర్శించారు. అదేవిధంగా బాల్కొండ నియోజకవర్గంలోని మోర్తాడ్ మండలం ధర్మోర గ్రామంలో రాజేందర్ రెడ్డి తండ్రి ఇటీవల మరణించడంతో ఆయనను పరామర్శించారు. ఎన్.ఎస్.యు.ఐ అధ్యక్షుడు నీరజ్ తండ్రి, అనారోగ్యానికి గురయ్యారని తెలుసుకొని ఇంటికి వెళ్లి ఆయన తండ్రి యొక్క ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకోన్నారు. కమ్మర్ పల్లి మండలం నర్సాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త డాక్టర్ జనార్దన్ మరణించడంతో ఆయన కుటుంబాన్ని, అదేవిధంగా ఇప్ప పెద్ద గంగాధర్ కుటుంబాన్ని మానాల మోహన్ రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుంకేట రవి, మాజీ ఎంపీపీ లడ్డు గంగాధర్, మాజీ ఉపసర్పంచ్ చొక్కయి గంగారెడ్డి, సంజీవ్, గణేష్, రాకేష్, లింబద్రి, శేఖర్, మురళీ, ప్రదీప్, సంజీవ్, దేవేందర్, రాజేందర్, రాజేష్, రవీందర్, మోర్తాడ్ టౌన్ అధ్యక్షులు అశోక్, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మహిపాల్, కాంగ్రెస్ నాయకులు ఎస్టీ కార్యదర్శి గోపి, భూమరెడ్డి, విజయ్, రవి, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్బీఐ ఆధ్వర్యంలో నిర్వహించే క్విజ్ పోటీలో పాల్గొనండి

**అక్షర విజేత, నిజామాబాద్ సిటీ :** రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా స్థాపించబడి 90 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు ఆన్ లైన్ క్విజ్ పోటీలు ఏర్పాటు చేయడం జరిగిందని లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ అశోక్ చౌహన్ తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ నెల 17 వ తేదీ లోగా ఆన్ లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన సూచించారు. ఇద్దరు విద్యార్థులు ఒక టీం గా ఏర్పడి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. పూర్తి వివరాలు అన్ని కళాశాలల నిర్వాహకులకు పంపించడం జరిగిందన్నారు. నాలుగు దశలలో ఈ క్విజ్ పోటీలు ఉంటాయని తెలిపారు. మొదటి దశలో ఇంటి వద్ద నుండే విద్యార్థులు పాల్గొనవచ్చని సూచించారు. అనంతరం జరిగే రెండు, మూడు, నాలుగు దశల క్విజ్ పోటీలకు మాత్రం వ్యక్తిగతంగా హాజరు కావాల్సి ఉంటుందని తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి భారీగా నగదు బహుమతి, పార్టిసిపేషన్ సర్టిఫికెట్ ను ఆర్.బీ.ఐ, హైదరాబాద్ వారిచే అందించడం జరుగుతుందని ఎల్.డీ.ఎం వివరించారు. డిగ్రీ కళాశాలల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, క్విజ్ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనాలని ఆయన కోరారు.

Dr. Aruna Chirla
PRINCIPAL

# దొషులను కఠినంగా శిక్షించాలి

**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :** నగరంలోని గాజుల్ పేట్ బోయి గల్లీలో వినాయకుని విగ్రహం ద్వంసం చేసిన దొషులను కఠినంగా శిక్షించాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. బుధవారం నగరంలోని గాజుల్ పేట్ బోయి గల్లీలో వినాయక విగ్రహాలను ద్వంసం చేసిన ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణపతి నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం, చేతులు విరగగొట్టి కిరీటన్ని ద్వంసం చేయడం హెయమైన చర్య అని అన్నారు. యావత్ హిందూ సమాజం ఎంతో భక్తి శ్రద్దలతో పూజించే హిందువుల ఆరాధ్య దైవం అయిన వినాయకుని విగ్రహంపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నమన్నారు. ఇలాంటి దుశ్చర్యకు పాల్పడిన వారిని 24 గంటల్లో పట్టుకొని దొషులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని ఏసీపీ తో ఫోన్ లో మాట్లాడి ఆదేశించానన్నారు. గణపతి నవరాత్రులు ముగిసే వరకు పోలీస్ సిబ్బంది ఎప్పటికప్పుడు గస్తీ కాస్తూ ఎటువంటి అవంతరాలు జరగకుండా చూడాలని, అవసరమైన ప్రదేశాల్లో పోలీస్ భద్రత పెంచాలని పోలీస్ శాఖను అదేశించామన్నారు. ఈ కార్యక్రమంలో రెండవ టౌన్ ఎస్సై, 28వ డివిజన్ కార్పొరేటర్ ఇల్లందుల మమత ప్రభాకర్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు, నందు, గణేష్ మండప నిర్వాకుడూ శివరత్రి సంతోష్, విశ్వహిందూ పరిషత్ నాయకులు దాత్రిక రమేష్, బిజెపి నాయకులు ఆనంద్, హరీష్, బాబీ సింగ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# బూత్ లెవెల్ ఏజెంట్లను ఏర్పాటు చేసుకోవాలి

-కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు పోలింగ్ బూత్ లెవెల్ ఏజెంట్లను ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎస్ఎస్ఆర్ - 2025 లో భాగంగా బీఎల్ఓ లు ఇంటింటికి వెళ్లి బీఎల్ఓ యాప్ ద్వారా కుటుంబ సభ్యుల పేర్లు ఓటరు జాబితాలో ఉన్నాయో లేదో నిర్ధారణ చేసుకోవడం జరుగుతోందన్నారు. ఈ నేపథ్యంలో ఇంటింటి సర్వేకు తోడ్పాటును అందిస్తూ ఓటరు జాబితా పక్కాగా రూపొందేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కోరారు. అవసరం ఉన్న చోట పోలింగ్ కేంద్రాలను విభజించడం, కొత్త వాటిని ఏర్పాటు చేయడం జరుగుతుందని, అలాంటి పోలింగ్ స్టేషన్లను గుర్తిస్తే, వాటి వివరాలను తమ దృష్టికి తేవాలని సూచించారు. అక్టోబర్ 29న ఓటరు జాబితా డ్రాఫ్ట్ రోల్ ప్రకటించడం జరుగుతుందని, దానిని పోలింగ్ కేంద్రాల వారీగా ఓటర్ల పేర్లను జాగ్రత్తగా పరిశీలించాలని అన్నారు. ఈ ప్రక్రియ కోసం రాజకీయ పార్టీలన్నీ పోలింగ్ బూత్ ల వారీగా ఏజెంట్లను ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అక్టోబర్ 29 నుండి నవంబర్ 18 వ తేదీ లోపు రెండు పర్యాయాలు పోలింగ్ బూత్ స్థాయిలో స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. డ్రాఫ్ట్ రోల్ లో ఏవైనా అభ్యంతరాలు ఉంటే స్పెషల్ క్యాంపెయిన్ సందర్భంగా దరఖాస్తు చేసుకుంటే వాటిని పరిశీలించి సవరించడం జరుగుతుందన్నారు. కాగా ఓటరు జాబితాలో ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ, మాజీ జెడ్పీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్సీలు, ఇతర ప్రముఖుల పేర్లు ఉన్నాయా, లేదా అన్నది క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని సూచించారు. 2025 జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటరుగా పేరు నమోదు చేసుకునే విధంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు చూడాలని కోరారు. అర్హులైన వారు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. సమావేశంలో కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపిన 15 మందికి 30,000/- వేల రూపాయల జరిమానా

ట్రాఫిక్ సీఐ మురళి,

**అక్షర విజేత గజ్వేల్ :**గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్, మరియు ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా, 15, మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా బుధవారం గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ప్రియాంక, న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 15 మందికి ? 30,000/-వేల రూపాయల జరిమాన విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మురళి, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# పాములపర్తి భక్తులను సన్మానించిన రామకోటి సంస్థ

మట్టితో తయారుచేసిన గణపతులే శ్రేష్టం

10 సంవత్సరాలనుండి మట్టి గణపతిని ప్రతిష్టిస్తున్న

ఆలయ వ్యవస్థాపకులు హరిపంతులు

ఘనంగా సన్మానించిన రామకోటి సంస్థ

అధ్యక్షులు రామకోటి రామరాజు

**అక్షర విజేత గజ్వేల్ :**మట్టి గణపతులే శ్రేష్టమని శ్రీరామకోటి భక్త సమాజం దార్మిక సేవా సంస్థ వారు మట్టి గణపతులను సన్మానించిన ప్రోత్సాహస్తుంది. అందులో భాగంగా గత 10 సంవత్సరాల నుండి మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలోని రామాలయంలో ప్రతిష్టించిన మట్టి గణపతిని సందర్శించి ప్రతిష్ట ముఖ్య కారకులు ఆలయ వ్యవస్థాపకులు హరిపంతులు ను మరియు అలాగే కెసిఆర్ కాలనీ గణేష్ భక్త బృందం వారి ఇరువురిని బుధవారం నాడు ఘనంగా సన్మానించారు. సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహిత రామకోటి రామరాజుఈ సందర్భంగా మాట్లాడుతూ ప్లాస్టరప్ ప్యారిస్తో ముప్పుందని స్వచ్ఛమైన మట్టితో చేసిన గణపతినే ప్రతి ఒక్కరు ప్రతిష్టించి పర్యావరణంలో అందరు బాగా స్వాములు కావాలని పిలుపునిచ్చారు. అదే విదంగా నిమజ్జన సమయంలో కూడ భగవన్నామ స్మరణతో, భజనలతో గణపతిని నిమజ్జనం చేయాలన్నారు. ఆధ్యాత్మిక సనాతన ధర్మం గురించి అందరు తెలుసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో భక్త బృందం సభ్యులు పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులకు ఇల్లు ఇళ్ల స్థలాలు ఇప్పించండి

సీనియర్ జర్నలిస్ట్, దీకొండ సంజీవ్ కుమార్

అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-

అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇల్లు ఇప్పించాలని సీనియర్ జర్నలిస్ట్ దీకొండ సంజీవ్ కుమార్ పాత్రికేయులతో కలిసి బుధవారం వినతిపత్రాన్ని అందజేశారు దీకొండ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ గతంలో రెబ్బెన మండలం పత్రికా విలేకరులకు కొందరికి ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరిగిందని, మరి కొంతమంది ఇళ్లస్థలాలు రాక ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులు ఎంతోమంది ఉన్నారని వారికి తప్పకుండా ఇల్లు ఇళ్ల స్థలాలు వచ్చే విధంగా చూడాలని తాసిల్దార్ రామ్మోహన్ రావు ని కోరారు ఈ సందర్భంగా తాసిల్దార్ రామ్మోహన్రావు స్పందిస్తూ జర్నలిస్టులకు న్యాయం జరిగేలా చూస్తామని ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పాత్రికేయులు సాయి బాబా తోడే హరీష్ రెడ్డి రాందాస్ అజయ్ రాజశేఖర్ తదితరులు ఉన్నారు

# భక్తి శ్రద్దలతో గణనాదున్ని పూజించాలి

-అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :** ప్రజలందరు భక్తి శ్రద్దలతో గణనాదున్ని పూజించాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. నగరంలోని శ్రద్ధానంద్ గంజ్ లో గుమస్తా సంఘం గణేష్ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానం కార్యక్రమానికి హాజరై పెద్ద మనుషులతో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో హిందువులు నిర్వహించే పెద్ద పండుగలలో ఒకటి గణపతి నవరాత్రులని చిన్న, పెద్ద తేడా లేకుండా అందరు భక్తి శ్రద్దలతో ఆ గణనాదున్ని పూజిస్తారని అన్నారు. మండపం నిర్వాహకులు గణేశుని నిమజ్జనం అయ్యేవరకు ఎటువంటి అవంతరాలు జరగకుండా చూసుకోవాలని సూచించారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదానంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు, కార్పొరేటర్ మాస్టర్ శంకర్, గుమస్తా సంఘం అధ్యక్షులు కరిపే సత్యనారాయణ, అంజయ్య, గట్ల శ్రీనివాస్, గంగాధర్, చంద్రశేఖర్, బీజేపీ నాయకులు, ప్రభాకర్, ఆనంద్, హరీష్, బాబీ సింగ్, హరీష్ సుగంధం, వెంకటరమణ, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం

**అక్షర విజేత, మోర్తాడ్ :** మోర్తాడ్ మండలం దొన్కల్ గ్రామానికి చెందిన ధర్మగల్ల సాయి భార్య కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆమె వైద్య ఖర్చులకు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ 5000 రూపాయల ఆర్థిక సహాయన్ని అందించారు. దొన్కల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇట్టి ఆర్థిక సహాయం వారికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గడ్డం అనిల్, జిన్న అరుణ్, బాస మల్లికార్జున్, అల్లపు ముత్యం, అలల రాజ్ కుమార్, కళ్లెం రవి, చింతకింది రవి, తుమ్మల వినోద్, బస మహేందర్, జిన్న శ్యాం, పంజాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## హాస్పిటల్ సూపరింటెండెంట్ ను సన్మానించిన మాలమహానాడు నాయకులు

**అక్షర విజేత నర్సంపేట** నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రి కి ఇటీవలే సూపరింటెండెంట్ గా భాద్యతలు చేపట్టిన బెతం నర్సింహస్వామి ని మాలమహానాడు జిల్లా అధ్యక్షులు సాధు నర్సింగరావు ఆధ్వర్యంలో నాయకులంతా ఈ రోజు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి తన ఛాంబర్లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పోతారాజు నర్సయ్య, శీలం శంకర్, డివిజన్ అధ్యక్షులు పత్రీ కుమార్, వివిధ మండలాల అధ్యక్షులు ఆశోద నర్సింగం, కడగండ్ల యాకయ్య కారు కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

అక్షర విజేత

# సభ్యత్వ నమోదు ప్రారంభోత్సవంలో పాల్గొన్న బిజెపి నాయకులు

భారతీయ జనతా పార్టీ - నర్సంపేట నియోజకవర్గం
సభ్యత్వ నమోదు కార్యక్రమం - 2024
కార్యశాల

**అక్షర విజేత నర్సంపేట**నర్సంపేట నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం-2024 ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ రాజ్యసభ సభ్యులు గరికపాటి మోహన్ రావు , మహబూబాబాద్ మాజీ ఎంపీ సీతారాం నాయక్ గారు, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ , పరకాల కంటేస్టెంట్ అభ్యర్థి కాళి ప్రసాద్ గారు,వరంగల్ జిల్లా బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ గారు, కంటెస్టెంట్ అభ్యర్థి పుల్లారావు , నియోజకవర్గ కన్వీనర్ నరసింహ రాములు , జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్ , అజ్మీర శ్రీనివాస్ ,%ూ% మోర్చ జిల్లా అధ్యక్షులు బానోత్ వీరన్న ,జిల్లాఅధికార ప్రతినిధి మల్యాల వినయ్ కౌన్సిలర్స్ జుర్రు రాజు , బొడ గొల్యా గారు, అన్ని మండల అధ్యక్షులు, అన్ని మండల యువ మోర్చ అధ్యక్షులు, సీనియర్ నాయకులు,స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు

# ఈ తక్షిలా విద్యాలయంలో గణపతి నిమజ్జనోత్సవం

**అక్షర విజేత,నారాయణఖేడ్** : ఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని ఈ-తక్షిల విద్యాలయంలో (అనురాధ కళాశాల) ప్రాంగణం లో కూర్చోబెట్టిన వినాయకున్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి నిమర్జన కార్యక్రమం ఎమ్మెల్యే సోదరుడు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు పూజలో పాల్గొని విద్యార్థులకు పుష్కలంగా విద్య జ్ఞానం అందించాలని వినాయకుని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శరత్,సర్వేష్, పాఠశాల యాజమాన్య బృందం, ఉపాధ్యాయులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ఫార్మర్ అధిక లోడు సమస్య పరిష్కరించండి

### కరెంటు ఏఈ కి వినతి పత్రం

**అక్షర విజేత మల్యాల కొండగట్టు**ట్రాన్స్ఫార్మర్ అధికలోడు సమస్యతో ఇబ్బంది పడుతున్నాం మా సమస్య తీర్చండి అంటూ బుధవారం ఏఈకి స్థానిక యువకులు వినతి పత్రం ఇచ్చారు. మల్యాల మేజర్ గ్రామపంచాయతీ తూర్పువాడలో ట్రాన్స్ఫార్మర్ అధికలోడుతో చాలా రోజులుగా ఇబ్బంది పడుతున్నామని మోటార్లు టీవీలు ఫ్రిడ్జ్ లు కాలిపోవడం రోజులో కనీసం 5 సార్లు కరెంట్ పోవడం ఇబ్బంది జరుగుతుందని ఏఈ కు వినతి పత్రం ఇచ్చామని ఏఈ సానుకూలంగా స్పందించి తొందరగా సమస్య ను పరిష్కరిస్తా అని హామీ ఇచ్చారని తెలిపారు.కార్యక్రమంలో ఆసం శివకుమార్,సంగ నవీన్,కొడారి శివ,సనావుల్లా తదితరు పాల్గొన్నారు.

# వరద బాధితులకు ఆర్థిక సాయం అందజేత

**అక్షర విజేత, ఆర్మూర్ :** ఆర్మూర్ పట్టణ కేంద్రంలో గల ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో రాజా గౌడ్ కు 11,000 రూపాయల చెక్కును జర్నలిస్ట్ కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వానికి తమవంతుగా ఆర్థిక సాయం అందించిన జర్నలిస్ట్ కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు ఆదర్శప్రాయులని, అభినందనీయులని కొనియాడారు. అంతే కాకుండ ప్రతీ ఆదివారం జర్నలిస్టు కాలనీలో నిర్వహించే స్వచ్ఛ కాలని కార్యక్రమాన్ని సమైక్యంగా కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు నిర్వహిస్తూ, రోడ్లు, మురికి కాలువలు శుభ్రం చేయడాన్ని ఆయన కోనియాడారు. ఖమ్మం జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన వారికి అండగా ఉండేందుకు తమ వంతుగా ఆర్థిక సాయం అందించడం జరిగిందన్నారు. ఆర్మూర్ జర్నలిస్ట్ కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులను ఆదర్శంగా తీసుకొని, ఇదే తీరుగా ఆర్మూర్ పట్టణ పలు కాలనీవాసులు ముందుకు వచ్చి మానవ సేవయే, మాధవ సేవ అనే నినాదంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. దేవుళ్ళ పేరిట ఇతరాత్ర కార్యక్రమాలు చేసే మనం, వర్షాల వల్ల మన సాటి మనుషులు ఇబ్బంది పడితే కనికరించక పోవడం విచార కర్ణమన్నారు. మానవ సేవయే మాధవ సేవ అనే పదాన్ని నిత్యం జపించే మనం ముందుకు వచ్చి నిరూపించాలని, దానికి రాజకీయాలకు అతీతంగా, యువత ప్రధాన పాత్ర పోషించాలని జర్నలిస్ట్ కాలనీ అభివృద్ధి కమిటీ పలు కాలనీవాసులకు, యువతకు విజ్ఞాప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటి అధ్యక్షులు సుంకే శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కొక్కెర భూమన్న, కోశాదికారి సత్యనారాయణ గౌడ్, కొంతం రాజు, గడ్డం శంకర్, ఎర్ర భూమయ్య, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులను సన్మానించిన పారిశ్రామిక వేత్త ఏనుగు దయానంద్ రెడ్డి

**అక్షర విజేత, మోర్తాడ్ :** ఏషియన్ క్రిడల్లో పాల్గొన్న క్రీడాకారులను బాల్కొండ నియోజకవర్గంలో పారిశ్రామిక వేత్త ఏనుగు దయానంద్ రెడ్డి సన్మానించారు. జూలై 28 నుండి 30 వరకు మహారాష్ట్రలోని ఔరంగాబాద్ లో జరిగిన భారత యూనివర్సిటీ మహిళల సాఫ్ట్ బాల్ జట్టు మొదటి శిక్షణ శిబిరం ఎంపిక పోటీలలో గూగులోత్ మమత, అజ్మీర ఇందు, లకావత్ రాణి పాల్గొని 2వ శిక్షణ శిబిరానికి ఎంపికై ఆగస్టు 29 నుండి సెప్టెంబర్ 5 వరకు మహారాష్ట్రలోని జల్గవ్ జిల్లాలో చత్రపతి శివాజీ మహారాజ్ స్టేడియంలో పాల్గొని చక్కని ప్రతిభ కనబరిచి భారత యూనివర్సిటీ తుది జట్టుకు ఎంపికయ్యారు. అక్టోబర్ 15 నుండి 19 వరకు తైవాన్ దేశంలోని తైచుంగ్ లో జరగనున్న 4వ ఏషియన్ యూనివర్సిటీ ఉమెన్ సాఫ్ట్ బాల్ ఏషియా కప్-2024 పోటీలలో పాల్గొనసున్నట్లు జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు వి.ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగా మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా బాల్కొండలో జరిగిన కార్యక్రమంలో భారత యూనివర్సిటీ సాఫ్ట్ బాల్ జట్టుకు ఎంపికైన గూగులోత్ మమత, అజ్మీర ఇందు, లకావత్ రాణి జిల్లా క్రీడాకారులను ప్రముఖ పారిశ్రామిక వేత్త సన్మానించారు.

తెలంగాణ రాష్ట్రం-31జిల్లాలు

# సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన ఆర్మూర్ డిగ్రీ విద్యార్థినిలు

**అక్షర విజేత, ఆర్మూర్ :** తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో చదువుతున్న అజ్మీర ఇందు, లకావత్ రాణిలు ఏషియన్ యూనివర్సిటీ మహిళల సాఫ్ట్ బాల్ పోటీలకు భారత జట్టు తరపున ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.చంద్రిక తెలిపారు. అక్టోబర్ 15 నుంచి 19 వరకు తైవాన్ దేశంలోని తైచుంగ్ లో జరగనున్న 4వ ఏషియన్ యూనివర్సిటీ ఉమెన్ సాఫ్ట్ బాల్ ఏషియా కప్-2024 పోటీలకు ఆర్మూర్ కళాశాల విద్యార్థులు ఎంపిక కావడం పట్ల కళాశాల ప్రిన్సిపల్ హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో విద్యార్థినులు ఒలంపిక్స్ లో కూడా పాల్గొని పథకాలు సాధించాలని ప్రిన్సిపల్ ఆకాంక్షించారు. కళాశాల విద్యార్థులు భారత జట్టుకు ఎంపికైనందుకు అజ్మీరా ఇందు, లకావత్ రాణి లను ప్రిన్సిపల్, అధ్యాపకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులు క్రీడలో పాల్గొని పథకం సాధించి దేశానికి, కళాశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి.

### గణేష్ నిమజ్జనం కార్యక్రమంలో భాగంగా నిర్వహించే ఊరేగింపులకు డీజే అనుమతి లేదు: సతీష్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఆసిఫాబాద్

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ శ్రీ శ్రీనివాస రావు ఐపీఎస్ ఆదేశాల మేరకు గణేష్ నిమజ్జనాన్ని దృష్టిలో పెట్టుకుని ఆసిఫాబాద్ మండలం పరిధిలో గణేష్ నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా నిర్వహించేందుకుగాను ఆసిఫాబాద్ మండలంలోని డీజే సౌండ్ సిస్టం నిర్వాహకులకు జి .సతీష్ ఇన్స్పెక్టర్ పోలీస్ స్టేషన్ యందు మీటింగ్ నిర్వహించి వారికి పలు సూచనలు ఇచ్చినారు సుప్రీంకోర్టు యొక్క సూచనల మేరకు డిజె సౌండ్ సిస్టం ఎక్కడ అనుమతి లేదు ముఖ్యంగా రానున్న గణేష్ నిమజ్జన కార్యక్రమంలో చాలామంది అనుమతి లేకుండా డిజె సిస్టం ఏర్పాటు చేసుకుంటున్నారని సమాచారం మేరకు బుధవారం అసిఫాబాద్ మండలంలోని డిజె సిస్టం నిర్వాహకులకు ముందస్తుగా మీటింగ్ ఏర్పాటు చేసి గణేష్ నిమజ్జన కార్యక్రమాలకు డిజె సౌండ్ సిస్టం ని పెట్టరాదని చెప్పడం జరిగింది ఎవరైనా పెట్టినట్లయితే అట్టి గణేష్ మండల నిర్వాహకుల మీద మరియు డిజె సిస్టం ఆర్గనైజర్ల మీద కేసు నమోదు చేయడమే కాకుండా వాటిని స్వాధీనం చేసుకోవడం జరుగుతుంది ఈ సందర్భంగా డీజే నిర్వాహకులకు అందరికీ సిఐ నోటీసులు అందజేయడం జరిగినది కావున గణేష్ మండప నిర్వాహకులకు విజ్ఞప్తి ఎవరు కూడా డీజే సిస్టం ఏర్పాటు చేసుకొని నిమజ్జన కార్యక్రమాలను చేయరాదని ఈ సందర్భంగా సిఐ తెలియజేయడం జరిగినది గణేష్ మండప నిర్వాహకులు గణేష్ నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతమైన వాతావరణం లో జరుపుకొని పోలీస్ వారికి సహకరించాలని ఈ సందర్భంగా సిఐ చెప్పడం జరిగినది

TELANGANA STATE POLICE

# విలేకరులపై ప్రభుత్వ ఉద్యోగీ బెదిరించిన తీరుపై ఖండించిన ఆర్టిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్.

**అక్షర విజేత చెన్నారావుపేట**ములుగు జిల్లా డిపార్ట్మెంట్ ఇరిగేషన్ సీఎండి ప్రభుత్వ ఉద్యోగి విలేకరులపై ఆర్టిఐ కార్యకర్తలపై మాట్లాడిన తీరు వాడు వీడు బిడ్డ ఒక ప్రభుత్వ ఉద్యోగి వెంటనే అరెస్టు చేస్తాను అని భయభ్రాంతులకు గురి అయ్యే లా మాట్లాడిన తీరుపై అతని లాంగ్వేజ్ పై తీవ్రంగా ఖండిస్తూ తను ఓ కిందిస్థాయి ఉద్యోగాన్ని మరిచి కలెక్టర్ పేరు చెప్పుతు ఆర్డర్ పాస్ చేస్తే కలెక్టర్ వెంటనే స్పందించినట్లు తనకింద కలెక్టర్ కార్యాలయం ఉన్నట్లు అతని మాటల తీరు ఒక ప్రభుత్వ ఉద్యోగి కలెక్టర్ కార్యాలయంలోకి వస్తే తిరిగి వెళ్ళరు అంటూ తను వార్నింగ్ ఇస్తూ మాట్లాడిన తీరు క్రమశిక్షణ చర్యలు హద్దు మీరీ ప్రవర్తిస్తే . స్వేచ్ఛ భంగం కలిగించిన హక్కుల భంగం కలిగించిన వారిపై చట్టపరమైన శాఖ పరమైన చర్యలు తీసుకోక తప్పదు ఇది ఇలా ఉండగా మరో ఇరిగేషన్ అధికారి చేలకల పెళ్లి నరసింహస్వామి ఒక విలేఖరి అయినా గిరిజన బిడ్డ అమృత్ నాయక్ తో మాట్లాడిన తీరు సోషల్ మీడియాలో రికార్డ్ వైరల్ అయిన విషయంపై జెసిబి సాయంతో తన ఇల్లు కూలగొడతా పెట్రోల్ పోసి అంటిస్తా అంటూ భయభ్రాంతులకు గురిచేస్తున్న ఆ ప్రభుత్వ ఉద్యోగిపై వెంటనే పై అధికారులు చట్టపరమైన క్రమశిక్షణ తీసుకొని ఏ ప్రభుత్వ ఉద్యోగినై న తన ఆస్తులను గాని తన ఉద్యోగరీత్యా ఉద్యోగం ఎలా వచ్చిందో ప్రశ్నించే హక్కు కల్పించిన మన రాజ్యాంగాన్ని మరిచి మాట్లాడుతున్న అధికారులు సమాచార హక్కు చట్టం ద్వారా తెలుసుకోవచ్చని ఒక ప్రభుత్వ అధికారులకు అవగాహన లేకపోవడం వారు మాట్లాడిన తీరుపై తీవ్రంగా ఖండిస్తూ జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్ మాట్లాడుతూ ఆర్టిఐ కార్యకర్తల పైన విలేకరి మిత్రుల పైన మాట్లాడిన తీరును క్షమాపణ చెప్పాలి. లేకుంటే రాష్ట్ర నీటిపారుదల శాఖ కార్యాలయం కు 1000 మంది ఆర్టిఐ కార్యకర్తలతో సమాచారాన్ని ఒకేసారి అడిగి ఈ విషయాన్ని హైకోర్టులో లోకాయుక్తలో పిటిషన్ దాఖలు చేసి ఆ ప్రభుత్వ ఉద్యోగి గతంలో అవినీతి పాల్పడ్డ విషయాన్ని బహిర్గతం చేసి విధులనుండి తొలగించి ఉద్యమాన్ని ఉధృతం చేయాల్సి వస్తుంది. ప్రభుత్వ ఉద్యోగి అవినీతి పాల్పడ్డ విషయాన్ని బహిర్గతం చేయడానికి నిన్న 10/9/2024 తేదీన ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వరంగల్ సమాచార హక్కు చట్టం జిల్లా అధ్యక్షులు కాట కుమారస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నెం వీరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు మల్లాడి వీరారెడ్డి,నర్సంపేట ఇంచార్జ్ జాటోత్ యాకుబ్,దుగ్గొండి మండల అధ్యక్షుడు అమరేందర్,చెన్నారావుపేట అధ్యక్షుడు గోపు శ్రీనివాస్ రెడ్డి,మామిండ్ల రమేష్,శివకుమార్,రాజు ఆర్టిఐ 2005 ద్వారా కలెక్టర్ కార్యాలయంలో దరఖాస్తులు,కోరిన పూర్తి సమాచారాన్ని ఇచ్చి వచ్చిన సాక్షాలతో విధులనుండి తొలగించి,ఉద్యమాన్ని ఉధృతం చేయాల్సి వస్తుందన్నారు.

# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం

### నార్నూర్ మండలంలో విస్తృతంగా పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్న ఆత్రం సుగుణక్క

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:**-నార్నూర్: గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆపర్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జీ ఆత్రం సుగుణక్క అన్నారు బుధవారం నార్నూర్ మండలంలో విస్తృతంగా పర్యటించారు మాలేపూర్ గ్రామపంచాయితీ చిత్తగూడ గ్రామంలో ప్రజలతో సమావేశమై గ్రామంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు గ్రామానికి వెళ్లే రహదారిలో వాగుపై వున్న వంతెన గత నాలుగు ఏళ్ల క్రితం వరదలతో కొట్టుకుపోవడంతో సరైన రహదారి లేక కాలినడకన కూడా వెళ్లలేని పరిస్థితి ఉందని గ్రామస్తులు విన్నవించారు. స్పందించిన సుగుణక్క గ్రామంలో అంగన్వాడి కేంద్రంతో పాటు అంతర్గత రహదారులు హామీ ఇచ్చారు గ్రామస్తులకు ప్రధాన సమస్యగా మారిన వాగు పై వంతెనను త్వరితగతిన పూర్తి చేయటానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు అనంతరం భాబేఝరి పంచాయతీ చిత్తగూడ సమీపంలో ఇటీవల కురిసిన వర్షాలకు కొట్టుకుపోయిన వంతెనను పరిశీలించారు నూతన వంతెన నిర్మాణానికి ఎస్టిమేట్ తయారు చేయాలని సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా సూచించారు భాబేఝరి గ్రామంలో వినాయకుడికి పూజలు చేసి గ్రామస్తులతో సమావేశమయ్యారు. ప్రధాన రహదారితో పాటు వంతెన నిర్మాణం కోసం ఇంచార్జీ మంత్రి సీతక్క దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేపిస్తానని తెలిపారు సుంగాపూర్ గ్రామంలో పర్యటించి గ్రామస్తుల సమస్యలను తెలుసుకున్నారు గ్రామంలో మిషన్ భగీరథ పథకం పనిచేయక తాగునీటి సమస్య ఉందని గ్రామస్తులు తెలుపగా వెనటనే సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ గత బారాస పదేళ్ల పాలనలో గ్రామాల్లో సమస్యలు రాజ్యమేలాయని తమ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి రాగానే ప్రజా పాలన కొనసాగిస్తున్నామని తెలిపారు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులు ఎలాంటి ఇబ్బందులకు గురికావద్దని త్వరలోనే నష్టపరిహారం అందిస్తామని తెలిపారు. రూ. 2 లక్షల రుణమాఫీ అందరికీ అందుతుందని, సాంకేతిక సమస్యల వల్ల కొంతమంది రైతులకు రుణమాఫీ అందకపోయినా త్వరలోనే అందరికీ అందేలా చూస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లోకండె దేవ్ రావు, షేక్ హైమద్ మాలేపూర్ మాజీ సర్పంచ్ పవార్ ఇందల్ ఉపసర్పంచ్ మెట్టె బాపూరావు భాబేఝరి మాజీ సర్పంచ్ లు మెస్రం దిగంబర్ మర్సకోల నాందేవ్ సుంగాపూర్ మాజీ సర్పంచ్ ప్రేమ్ సింగ్ ఉమేష గజానన్ శ్రావణ్ శేషారావు తదితరులు పాల్గొన్నారు

# యూనివర్సిటీకి ఐలమ్మ పేరును ఖరారు చేసిన సిఎం రేవంత్‌కు ధన్యవాదాలు

**అక్షర విజేత, మోర్తాడ్** : చాకలి ఐలమ్మ 39వ వార్షికోత్సవ సభలో కోఠిలోని మహిళ యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు పెట్టాలని డాక్టర్ కంచ ఐలయ్య ప్రత్యేకంగా సూచన విన్నవించడం ద్వారా రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించినందుకు, ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం ఏఐఏయుఎస్ ఖుషి కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తికి నిదర్శనమైన తెగువకు స్థానమివ్వడం సరైన నిర్ణయమని, ఏఐఏయుఎస్ జాతీయ కోఆర్డినేటర్ ఎస్.వరుణ్ కుమార్ సీఎం ను అభినందించారు. ఈ మేరకు ముంబై నుంచి హైదరాబాద్ కు ప్రత్యేకంగా విచ్చేసిన ఏఐఏయుఎస్ జాతీయ ఉపాధ్యక్షులు మూల్ నివాసి మాలజీ మాట్లాడుతూ వీరనారి ఐలమ్మను తెలంగాణ తల్లీగా ప్రకటించాలని కోరారు. జనగామ జిల్లాకు ఐలమ్మ పేరు పెట్టాలని ఏఐఏయుఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాడారం వినయకుమార్ డిమాండ్ చేశారు. బుధవారం హైదరాబాద్ లోని సమాంతర వాయిస్ కార్యాలయంలో జరిగిన అత్యవసర సమావేశంలో ఏఐఏయుఎస్ జాతీయ రాష్ట్ర నాయకుల తోపాటు నిజామాబాద్ జిల్లా నేత జర్నలిస్ట్ అంగుళి మాలజీ, హైదరాబాద్ సిటీ నాయకురాలు డి.మంజుల మాదిగ తదితర్లు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవ సమితి పూజలో పాల్గొన్న నాగేష్ షేట్కార్

**అక్షర విజేత, నారాయణఖేడ్:** నారాయణఖేడ్ పట్టణ శివారులో గల మార్కండేయ భవన్ లో ఏర్పాటు చేసిన పద్మశాలి గణేష్ ఉత్సవ సమితి వినాయక ఉత్సవాల్లో ఐదవరోజు ప్రణాళిక సంఘం మాజీ అధ్యక్షులు నగేష్ షేట్కార్ ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సామూహిక సత్యనారాయణ వ్రతం, వినాయకుడికి అభిషేకం,మహారతి కార్యక్రమం నిర్వహించారు. కాగా పూజా కార్యక్రమం అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు నగేష్ షట్కర్ ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో చిప్ప అనంతం గున్నాల నర్సింలు,నక్క నర్సింలు, సోమ రాములు, యువజన సంఘం జనరల్ సెక్రటరీ గోస్కె శ్రీనివాస్, సోమసిద్దు,లీఫ్ ఆర్టిస్ట్ గుండు శివ కుమార్, కోశాధికారి బాయిని శ్రీనివాస్,దుర్గం సతీష్,నర్సింలు రమేష్, మల్లేశం,సాయి,శ్రీనివాస్,శంకరన్న పాల్గొన్నారు.

# నూతన పీసీసీ అధ్యక్షులకు శుభాకాంక్షలు

### ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి

**అక్షర విజేత,నారాయణఖేడ్ :**తెలంగాణ రాష్ట్ర నూతన ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(టిపీసీసీ) అధ్యక్షులుగా మహేష్ కుమార్ గౌడ్ ఎన్నికయిన సందర్భంగా గాంధీ భవన్ కి బుధువారం వెళ్లి వారికీ శుభాకాంక్షలు తెలిపిన ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి వారి సోదరుడు పట్లోళ్ల చంద్ర శేకర్ రెడ్డి డీసీసీ ప్రధాన కార్యదర్శి యువ నాయకులు అన్వేష్ రెడ్డి అనంతరం అధ్యక్షులు కి పూల బొకే ఇచ్చి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కాటా శ్రీనివాస్ గౌడ్ పఠాన్ చేరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నాయకులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో నవనాథ్ మృతి

### రోడ్డున పడ్డ కుటుంబం

**అక్షర విజేత, నారాయణఖేడ్:** సంగారెడ్డి జిల్లా మనూర్ మండలం లోని మాయి కోడ్ గ్రామానికి చెందిన బేగరి నావనాథ్ గుండెపోటుతో మృతి చెందడం తో కుటుంబం రోడ్డున పడ్డది. గతంలో తండ్రి బాలయ్య అనారోగ్యం కారణంగా మృతి చెందారు. తల్లి సత్యమ్మ ముగ్గురు కూతుర్లకు , కుమారునికి పెళ్లి చేశారు. ఒకే కుమారుని తో వెళ్ళ దిస్తూ కాలం గడిపేది కొడుకు మృతి చెందడంతో ఆమె ఆవేదన వర్ణనాతీతంగా రోదించారు. ఆమె కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సాయం చెల్లించాలని పలువురు గ్రామస్తులు పేర్కొన్నారు.

# టిజియుఈఈయు-సిఐటియు యూనియన్ లోకి భారీ చేరికలు

**అక్షర విజేత గజ్వేల్**సిద్దిపేట సర్కిల్ గజ్వేల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో 327 మరియు టి ఆర్ వికెఎస్ యూనియన్ ల నుండిటిజియుఈఈయు-సిఐటియు యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నలువలా స్వామి మరియు టీజీ ఎస్ పిడీసీఎల్ కంపెనీ అధ్యక్షులు సింగిరెడ్డి చంద్ర రెడ్డి సమక్షంలో ఓ అండ్ ఎం మరియు ఆర్టిజన్స్ ఉద్యోగులు ఏఎల్ఎమ్ వీరేశం,నాగరాజ్,జేఎల్ఎం సతీష్,ఆర్టిజన్ యాదగిరి,మల్లేశం లను యూనియన్ లోకి కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ గుంటిపల్లి సధాకర్,జిల్లా వైస్ ప్రెసిడెంట్ డీ.పర్శరాములు,జాయింట్ సెక్రెటరీ రామగౌని రవికుమార్,జిల్లా జాయింట్ సెక్రెటరీ,ఎ.యాదగిరి యాదవ్,జిల్లా జాయింట్ సెక్రెటరీ మరాఠీ కృష్ణమూర్తి,డివిజన్ నాయకులు బండ్ల శీను,రమేష్,రాజు,చంద్రం యాదవ్,ఆంజనేయులు, వెంకటేష్,సతీష్,నజీర్, నరేష్,శ్రావణ్,మహేష్ రెడ్డి,కుమార్ నవీందర్ ప్రభాకర్,అక్బర్ పాల్గొన్నారు.

# రాజీవ్ రహదారిపై స్టాపర్స్ ఏర్పాటు

కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్

SIDDIPET POLICE
TELANGANA STATE

**అక్షర విజేత గజ్వేల్** :కొడకండ్ల స్కూలుకు వెళ్లే పిల్లలకు రాజీవ్ రహదారి దాటడానికి ఇబ్బందిగా ఉందని స్కూల్ పిల్లలు, తల్లిదండ్రులు, కొడకండ్ల గ్రామ ప్రజల విజ్ఞప్తి మేరకు బుధవారం కుకునూరు పల్లి ఎస్ఐ శ్రీనివాస్, సిబ్బందితో కలిసి స్కూలుకు వెళ్లే దారిలో రాజీవ్ రహదారిపై రెండు స్టాపర్స్ ఏర్పాటు చేయడం జరిగింది. వాహనదారులు మరియు స్కూలుకు వెళ్లే పిల్లలు రోడ్డు దాటేటప్పుడు రెండు వైపులా వాహనాలను గమనిస్తూ రోడ్డు దాటాలని సూచించారు. రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనదారులు వాహనాలు నడిపిన చో ప్రమాదాలు నివారించవచ్చని తెలిపారు. రోడ్డు దాటేటప్పుడు పిల్లలు కూడా జాగ్రత్తగా వెళ్లాలని సూచించారు.

# ఘనంగా శ్రీ అఖండ హరినామ సప్త

**అక్షర విజేత,నారాయణఖేడ్** : అఖండ హరినామ సప్తకార్యక్రమంలో భాగంగా మూడో రోజు కీర్తన సేవ కార్యక్రమం లో హరిభక్త పారాయణ్ జ్ఞానేశ్వర్ మహారాజ్ అంతర్గాం కీర్తన సేవా జరిగింది ఈ కార్యక్రమంలో భగవంతుని నామస్మరణ చేయడం వలన మనసు శుద్ధి జరిగి ప్రశాంత అవుతుందని మనిషి యొక్క కోరికలు దుఃఖానికి దారితీస్తాయని నామస్మరణ వలన మనశ్శాంతి దొరుకుతుందని మహారాజ్ తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భక్తులు అనంతశయన ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొనడం పాల్గొన్నారు.

# వరద బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది

ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిని
మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని విమర్శించడం తగదు...
కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ రెడ్డి...

**అక్షరవిజేత కోదాడ.** వరద బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది అని మండల అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మండలంలో రెండు గ్రామాలు తోగర్రాయి కూచిపూడి గ్రామాలలో వరద ఉధృతి బాగా ఉంది అని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు 1100 కుటుంబాలకు నిత్యవసర వస్తువులు ఇవ్వడం జరిగింది అన్నారు. రెండు గ్రామాలలో 20 ఇండ్లు కూలిపోయాయి అని వాటిలో ఐదు ఇండ్లు పూర్తిగా కూలిపోయాయి అని, పూర్తిగా కూలిపోయిన ఇండ్లకు లక్ష 30 వేల రూపాయలు నగదు, పాక్షికంగా దెబ్బతిన్న ఇండ్లకు ఎనిమిది వేల రపాయల వరకు ప్రభుత్వం ప్రకటించింది అని తెలిపారు. మండలంలో 900 నుండి 1000 విద్యుత్ స్తంభాలు కూలిపోయాయి అని 83 ట్రాన్స్ఫార్మర్లు కొట్టుకుపోయాయి అని అన్నారు. గ్రామాలలో వంతెనలు, పశువులు, వాహనాలు కొట్టుకొని పోయాయి అన్నారు. ఇంత వరదలు కూడా విద్యుత్ అధికారులు 24 గంటల్లో గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించారు అని అన్నారు. పశువులు వరదలు కొట్టకపోతే ఒక్కో పసుపు కు 50 వేల రూపాయల చొప్పున ప్రభుత్వం ఇస్తున్నట్లు తెలిపారు. ఏ ప్రభుత్వం కూడా నష్టపరిహారం అందించి ఇచ్చిన దాఖలాలు లేవని అన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రజల కోసమే పని చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం హయాంలో ఈ నియోజకవర్గానికి తీసుకురాలేని అన్ని నిధులు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి హయాంలో ఈ ఎనిమిది నెలల కాలంలో అంతకన్నా ఎక్కువ నిధులు తీసుకువచ్చారని అన్నారు. ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పై మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని అన్నారు. అనంతరం కాపుగల్లు పిఏసిఎస్ చైర్మన్ నంబూరు సూర్యం మాట్లాడుతూ పనిచేయనీ వారు ఎక్కువగా మాట్లాడతారని ఇది పనిచేసే ప్రభుత్వమని కితబ్ ఇచ్చారు. ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి రెండు నియోజకవర్గాలను ఎంతో అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. అనంతరం భాషబోయిన భాస్కర్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పై ఘాటు వ్యాఖ్యలు చేస్తూ మాట్లాడారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు నియోజకవర్గంలో కాన్వాయ్ చప్పుళ్ళు తప్ప అభివృద్ధి శూన్యమని విమర్శించారు. ప్రకృతి వైపరీత్యాలను అడ్డం పెట్టుకొని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని విమర్శించడం తగదు అన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ పిఏసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, ఈర్ల సీతారామరెడ్డి, తొగర్రాయి దేవాలయ చైర్మన్ అమరనాయిని వెంకటేశ్వరరావు, భాషబోయిన భాస్కర్, వెంకటాచారి, ఈర్ల నర్సిరెడ్డి, బెంజిమెన్, నవరత్నం రెడ్డి, శరభయ్య, గ్రామశాఖ అధ్యక్షులు పులిరాజారావు, లతీఫ్ నాయకులు పాల్గొన్నారు.

# భీంగల్ మండల వాసులు హైడ్రాకి ఆహ్వానం

-భూ కబ్జాదారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్న హైడ్రా
-భూ కబ్జాలకు అడ్డగా మరిన కుప్కాల్ గ్రామము
-తాహసీల్దార్ కు వినతి పత్రం అందజేత

**అక్షర విజేత, ఆర్మూర్ :** భీంగల్ మండలంలోని కుప్కాల్ గ్రామంలో కొన్ని సంవత్సరాలుగా ఒకరిని చూసి మరొకరు గ్రామానికి సంబంధించిన ప్రభుత్వ భూములు చెరువులు కుంటలు చెక్ డ్యాములకు సంబంధించిన భూములు, చెరువులకు సంబంధించిన కాలువలు కొందరు వ్యక్తులు కబ్జాలు చేసుకొని సాగు చేస్తున్నారు. అలాగే గ్రామంలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ప్లాట్లలో అక్రమాలకు పాటుపడుతున్న కొంతమంది నాయకులు అర్హులైన వారికి కాకుండా అనార్హులైన వ్యక్తులకు కూడా రుసుముల ఆశచూపి అనర్హులైన వ్యక్తులకు కూడా ఇవ్వడం జరిగింది. గ్రామంలో ఇలా ఇంకెన్నో ప్రభుత్వానికి సంబంధించిన భూములతో పాటు నాసిరకమైన కట్టడాలు పొలిటికల్ పవర్ ఉంటే చాలు ఏమైనా చెయ్యొచ్చు అనే విధంగా రాజ్యాంగాన్ని, జీవోలను సైతం పక్కనపెట్టి ఇష్టా రాజ్యాంగ కొంతమంది వ్యక్తులు వివరిస్తున్నారని గ్రామంలో వ్యక్తులు తెలియజేయడం జరిగింది. పలుమాలకు అధికారులకు మొరపెట్టుకున్న గాని గ్రామస్తులు ఏ అధికారి కూడా స్పాట్ పైకి వచ్చి చర్యలు తీసుకోవడం లేదని నిమ్మకు నీరు ఇతని వ్యవస్థలో ప్రభుత్వ అధికారులు వ్యవహరిస్తున్నారని పలుమార్లు ఎన్నో వినతి పత్రాలు సమర్పించుకున్న గాని వాటికి ఎలాంటి స్పందన లేదని గ్రామస్తులు మొరపెట్టుకుంటున్న తక్షణమే ఇకనైనా ప్రభుత్వ అధికారులు చట్టరీత్య చర్యలు తీసుకొని గ్రామానికి సంబంధించిన ప్రభుత్వ భూములను కబ్జాల నుండి కాపాడాలని గ్రామస్తులు తెలియజేయడం జరిగింది.

# వాహనదారులకు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్

గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి

**అక్షర విజేత గజ్వేల్** :మద్యం సేవించి వాహనం నడిపిన 39 మంది వాహనదారులకు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో సభ్యులకు బుధవారం గజ్వేల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వద్దనే ఏదైనా ప్రమాదం జరిగితే కుటుంబానికి తీరని నష్టం జరుగుతుందని మీరు మీ కుటుంబ సభ్యులను భార్య పిల్లలను దృష్టిలో ఉంచుకుని వాహనాలు నడపాలని సూచించారు.మరియు ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే కుటుంబం మొత్తం రోడ్డు పైకి వస్తుందని, యజమాని లేని కుటుంబం చిన్నాభిన్నం అయిపోతుందని, మరియు ఎట్టి పరిస్థితుల్లో కూడా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ తప్పక ధరించాలని, లేకుండా వాహనం నడిపితే ఏదైనా ప్రమాదం జరిగితే ప్రమాద, మరియు రాంగ్ రూట్లో ప్రయాణిస్తున్నప్పుడు ప్రమాదం జరిగితే ఆ వ్యక్తికి గాని వాహనానికి గాని, మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహనదారులకు దురదృష్టవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగితే వారికి కూడా ఇన్సూరెన్స్ వర్తించదని తెలిపినారు. వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించి వాహనాలు నడపాలని, మద్యం సేవించి వాహనాలు నడిపిన వారు మరియు అతి వేగంతో వాహనాలు నడిపి జరిగిన ప్రమాదాల గురించి పోస్టర్ల ద్వారా అవగాహన కల్పించారు. వాహనం నడిపేటప్పుడు తప్పకుండా డ్రైవింగ్ లైసెన్స్ ఉంటేనే వాహనాలు నడపాలని, నడిపే వాహనానికి ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, పొల్యూషన్, సర్టిఫికెట్ తప్పకుండా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా మద్యం సేవించిన వారితో ఈరోజు నుండి మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేయించారు. కౌన్సెలింగ్ వచ్చిన 39 మందిని విడతలవారీగా కోర్టుకు పంపించడం జరుగుతుందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## టిపిసీసీ అధ్యక్షులు మహేష్‌గౌడ్‌కు అభినందనలు తెలిపిన చిగురుమామిడి కాంగ్రెస్ నాయకులు.

**అక్షర విజేత:చిగురుమామిడి :**తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షునిగా నూతనంగా నియామక మైన సందర్భంగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను బుధవారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్వాటర్స్ లో చిగురుమామిడికి చెందిన కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు.పిసిసి అధ్యక్ష పదవి చేపట్టడం పట్ల అభినందనలు తెలుపుతూ పుష్ప గుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు. మహేష్ కుమార్ గౌడ్ ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వారి ఆధ్వర్యములో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు మరింత చేరువవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమములో మాజీ జెడ్పీటీసీ గీకురు రవీందర్, డిసిసి అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి, ముదిమాణిక్యం మాజీ ఎంపీటీసీ సభ్యులు చీల లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ నాయకులు గునుకుల రాజేశ్వర్ రెడ్డి,గడ్డం అనిల్ కుమార్ లు పాల్గొన్నారు.

## గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడిగా రాజారెడ్డి..?

**అక్షర విజేత, ఆర్మూర్ :** నిజామాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడిగా అంత రెడ్డి రాజారెడ్డి పేరు ఖరారయినట్లు సమాచారం. ఆయన సుదీర్ఘ కాలం నిజమాబాద్ సింగిల్ విండో అధ్యక్షుడిగా నగర కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేసారు. మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి విధేయుడిగా ఉన్నారు. నుడా ఛైర్మెన్ ఇవ్వాలని ఆయన పట్టుబట్టి నప్పటికీ సామజిక సమీకరణాల నేపథ్యంలో నుడా చైర్మన్ గా కేశ వేణుకు ఖరారు చేశారు. జిల్లాస్థాయి ప్రోటోకాల్ పోస్టుగా ఉన్న గ్రంథాలయ సంస్థ అధ్యక్ష పదవీ రాజిరెడ్డికి ఖరారు చేశారు.

## 44 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:**-కొమురం భీమ్

ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండల కేంద్రంలోని ఓ ఇంట్లో అక్రమంగా నిల్వ చేసిన 44 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పోలీసులు బుధవారం స్వాధీనం చేసుకున్నారు పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు గుమ్మల రితిక్, నౌషాద్ హుస్సేన్ ఇళ్లలో దాడులు చేసి అక్రమంగా నిల్వ ఉంచిన 44 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు

## కొనసాగుతున్నపారిశుద్ధ పనులు

**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలో పారిశుద్ధ పనులను కొనసాగిస్తున్నారు. రోడ్ల కిరువైపులా గల చెత్తాచెదారాన్ని తొలగిస్తున్నారు. మురుగు కాల్వలలో, వర్షపు నీటి నిల్వలలో స్ప్రే చేస్తున్నారు. దోమల నివారణకై ఆటో ద్వారా గ్రామంతో పాటు అన్ని కాలనీలలో దోమల నివారణకై స్ప్రే చేయిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీనివాస్, సీనియర్, జూనియర్ అసిస్టెంట్, అకౌంటెంట్, పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

---

# సీజనల్ జ్వరాల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## కలెక్టర్ రిజ్వాన్ భాష...

**అక్షర విజేత బచ్చన్నపేట :** కలెక్టర్ రిజ్వాన్ బాషా బచ్చన్నపేట మండలంలో పర్యటించి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పేషెంట్లతో మాట్లాడారు, సీజనల్ వ్యాధులు ప్రభల కుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఏమాత్రం అశ్రద్ధ చేయకుండా ప్రభుత్వ ఆసుపత్రికి రావాలన్నారు. అందుకు తగినట్లుగా వైద్యులు వైద్యం అందిస్తారని ప్రజలు కూడా సహకరించాలన్నారు. డెంగ్యూ జ్వరాలపై మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఇంట్లోని పాత వస్తువులను తొలగించాలని నీరు నిలవకుండా పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.జ్వరమే కదా అని అశ్రద్ధ తగదు అన్నారు. రక్త నమూనాలను అందజేసి పరీక్షలు చేయించుకోవాలని అందుకు తగినట్లుగా వైద్యం పొందాలన్నారు.అధికారులు గ్రామాలలో పర్యటిస్తున్నారని పారిశుధ్యం మెరుగు కు చర్యలు తీసుకుంటున్నామన్నారు. దోమల నివారణకు తీసుకోవలసిన చర్యలపై గ్రామస్థాయి సిబ్బందికి అవగాహన పరచడం జరిగిందన్నారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. వార్డు ను సందర్శించి పేషంట్ లతో మాట్లాడారు. అనంతరం డాక్టర్లు వైద్య సిబ్బందితో సమావేశమయ్యారు. డాక్టర్ లు ప్రతి పేషంట్ కు కె షీట్ ను తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. సిబ్బంది ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వైద్యం అందించాలని,టువంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. సమస్యలు వస్తే వెంటనే పరిష్కరించాలని, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని, అశ్రద్ధ చేయరాదన్నారు.రక్త నమూనా లను జిల్లా కేంద్రంలోని తెలంగాణ డయాజ్ఞస్టిక్ హబ్ కు పంపడమే కాకుండా త్వరగా తెప్పించుకుని అందుకు తగినట్లుగా వైద్యం అందించాలన్నారు.వైద్యశాల ఆవరణ కూడా నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలన్నారు.

---

## క్రీడాకారులను ప్రోత్సహించడం కోసమే

# ధర్మపురి శ్రీనివాస్ స్మరక క్రీడలు

-మాజీ మేయర్ సంజయ్



కీ.శే. ధర్మపురి శ్రీనివాస్
కబడ్డీ, ఖో - ఖో, వాలీబాల్, బాస్కెట్ బాల్, బాక్సింగ్
సెప్టెంబర్ 23, 24, 25, 26, 27 - 2024
వేదిక: కలెక్టర్ గ్రౌండ్ - నిజామాబాద్
ధర్మపురి సంజయ్

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** క్రీడాకారులను ప్రోత్సహించడం కోసమే ధర్మపురి శ్రీనివాస్ స్మరక క్రీడ పోటీలు నిజామాబాద్ స్పోర్ట్స్ ప్రమోషన్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నామని నగర మొట్టమొదటి మాజీ మేయర్, సొసైటీ అధ్యక్షులు ధర్మపురి సంజయ్ అన్నారు. బుధవారం నగరంలోని వినాయక నగర్ లోని తన నివాస గృహంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కీ.శే. ధర్మపురి శ్రీనివాస్ 76వ జన్మదినాన్ని పురస్కరించుకొని ధర్మపురి శ్రీనివాస్ స్మారక జిల్లా స్థాయి క్రీడా పోటీలు సెప్టెంబర్ 23 నుంచి 27 వరకు క్రీడలను నిర్వహిస్తున్నామని, ఈ క్రీడల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బాస్కెట్ బాల్, బాక్సింగ్ పోటీలను పాఠశాల, ఇంటర్మీడియట్ బాల, బాలికలకు వేరు వేరుగా నిర్వహించడం జరుగుతుందన్నారు. క్రీడాకారులకు మధ్యాహ్నం బోజన సదుపాయం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ క్రీడలు స్థానిక డిఎస్సీ మైదానంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సొసైటీ ఆద్వర్యంలో ప్రతి సంవత్సరం క్రీడలు నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందని, అందులో బాగంగానే ఈ నెల 23న ఉదయం 9 గంటలకు మార్చ్ ఫస్ట్ ఉంటుందని, క్రీడాకారులు సకాలంలో హాజరు కావలన్నారు. మార్చ్ ఫాస్ట్ నందు ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి రూ.5000, ద్వితీయ బహుమతి 2000 నగదు పురస్కారం ఇవ్వబడుతుందని, ప్రతి పాఠశాల నుంచి క్రీడకు 10 వరసలు ఉంటేనే పాల్గొనడానికి అర్హులని అన్నారు. క్రీడాకారులకు మధ్యాహ్నం క్రీడలు నిర్వహించు రోజులలో భోజన వసతి ఉంటుందని, క్రీడాకారులు పాఠశాల కళాశాల తరపున మాత్రమే పాల్గొనవలెనని అన్నారు. క్రీడాకారులు టీం ఎంట్రీస్ సెప్టెంబర్ 15 సాయంత్రం 5 గంటల వరకు ఈ క్రింద తెలిపిన వాట్సప్ నంబర్ విద్యాసాగరరెడ్డి పీడీ 9440066250, ఎ.రమేష్ పీడీ 9440007004 లకు పంపగలరని కోరారు. తర్వాత వచ్చిన ఎంట్రీస్ తీసుకొనబడవని అన్నారు. కబడ్డీ, వాలీబాల్, బాస్కెట్బాల్ నందు ప్రతిటీమ్ నుండి 10మంది క్రీడాకారులు మాత్రమే పాల్గొనాలని, ఖోఖో లో 12 మంది క్రీడాకారులు పాల్గొనాలని, పాఠశాల కళాశాల క్రీడాకారులకు వేరువేరుగా క్రీడలు నిర్వహించబడునని, పోటీలలో కామన్ ప్లేయర్స్ లేకుండా చూసుకోవాలని అన్నారు. పాఠశాల తరపున ఆరు నుండి పదవ తరగతి విద్యార్థులు, కళాశాల తరపున ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సరం చదువుతున్న మాత్రమే అర్హులని, క్రీడల్లో ప్రథమ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.10 వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.5 వేలునగదు, బాక్సింగ్ లో ప్రథమ స్థానంలో నిలిచిన క్రీడాకారులకు రూ.3 వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన క్రీడాకారులకు రూ.2 వేలు రూపాయలు నగదు బహుమతి ఇవ్వడం జరుగుతుందని అన్నారు. క్రీడలలో గెలుపొందిన వారికీ షిల్డ్, నగదు బహుమతి, వ్యక్తి గత బహుమతులు ఇవ్వబడుతుందని అన్నారు. ఇతర వివరాలకు ధర్మపురి సంజయ్ 7774956789, డి.సాయిలు 9848060999, సురేష్ 9948287937, విద్యా సాగర్ రెడ్డి 9440066250 లను సంప్రదించాలని కోరారు. ఈ క్రీడా పోటీలకు ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు అర్జున అవార్డు గ్రహీత హుస్సముద్దిన్, మాలావత్ పూర్ణ, గుగులోత్ సౌమ్య ఇతర క్రీడాకారులు పాల్గొననున్నారని అన్నారు.

---

# వినాయక మండపం వద్ద అన్నదానం

మాజీ సర్పంచ్ నారా గౌడ్ యొక్క జ్ఞాపకార్థం

**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:**మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట కేంద్రంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు పలు మండపాల వద్ద ఘనంగా నిర్వహిస్తున్నారు.బుధవారం గ్రామంలోని తుమ్మల గల్లీలో మాజీ సర్పంచ్ కీర్తిశేషులు విగ్రం నారా గౌడ్ జ్ఞాపకార్థం చిన్న కుమారుడు విగ్రహం కుమార్ గౌడ్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.. అన్నదాన కార్యక్రమంలో కాలనీవాసులు గ్రామ ప్రజలు మహిళలు పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..గ్రామంలోని వినాయకుడి మండపం వద్ద నవరాత్రి ఉత్సవాల్లో వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసి,భక్తులకు గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విగ్రం నారా గౌడ్ జ్ఞాపకార్థం చిన్న కుమారుడు విగ్రం కుమార్ గౌడ్ అన్నదాన మాట్లాడుతూ ఆధ్యాత్మిక భావంతో మానసిక శక్తి సిద్ధించడంతోపాటు సేవా దృక్పథం అలవడుతుందని, గ్రామంలో స్నేహపూర్వక వాతావరణం నెలకుంటుందన్నారు. వినాయక చవితి నవరాత్రులు ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటూ లోక క్షేమం కోసం పూజలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పెద్ద మనుషులు,గ్రామస్తులు, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో చెరువులను కాపాడడానికి హైడ్రా వేయాల్సిందే !

### -డాక్టర్ కేశవులు డిమాండ్

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లాలోని చెరువులు, కుంటలు, వాగులు, పార్కులను కాపాడటానికి జిల్లాలో కూడా " హైడ్రా " తరహాలోనే " నిడ్రా" ను ఏర్పరచాలని తెలంగాణ మేధావుల సంఘం ఛైర్మన్ డాక్టర్ బి కేశవులు సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. నిజామాబాద్ నగరం లోని ఖలీల్ వాడి లో గల డాక్టర్ కేశవులు హాస్పిటల్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన " జిల్లాలో చేరువులు, కుంటలు, నాలాల ఆక్రమణలు నిద్రా ఏర్పాటు అంశంపై జరిగిన అఖిల పక్ష రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ బి.కేశవులు హాజరై ప్రసంగించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ నగరంలోని పూలాంగ్ వాగుతో పాటు ఆర్మూర్, బోధన్, భీంగల్, డిచ్ పల్లి ప్రాంతాల్లోని చెరువుల శిఖాలు, నిజాంసాగర్ కాల్వ కట్టల వద్ద కబ్జాలపై గతంలోనే ఫిర్యాదులు వచ్చినప్పటికి అధికారులు పట్టించుకోక పొవడం దారుణమని, నగర శివారులోని నిజామాబాద్-బోధన్ రహదారి పక్కనే రామర్తి చెరువు విస్తీర్ణం సుమారు 30 ఎకరాలు కాగా ప్రస్తుతం 15 ఎకరాలు కూడ లేదని, భీంగల్ లో దాదాపు 73 ఎకరాల విస్తీర్ణంలోని రథం చెరువు శిఖం ప్రాంతం 10 ఎకరాలకు మించి ఆక్రమణలను గుర్తైందని, మొగిలి చెరువు, ధర్మారాయుడి కుంట ఆక్రమణలపై కూడ ఫిర్యాదులున్నాయని డాక్టర్ కేశవులు వివరించారు. అలాగే జిల్లాలో చెరువు శిఖాలు, కాల్వల బఫర్ జోన్లలో నిర్మాణాలు చేపడుతుంటే నీటిపారుదలశాఖ , మునిసిపల్, రెవెన్యూ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని డాక్టర్ కేశవులు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా హైడ్రా లాంటి ఏజెన్సీలను నెలకొల్పి పర్యావరణను పరిరక్షించాలని, భవిష్యత్ తరాలకు అన్యాయం చేయవద్దని అవినీతికి పాల్పడ్డ అధికారులను కఠినంగా శిక్షించాలని, వెంటనే జిల్లాలో "నిడ్రా" ను ఏర్పాటు చేయాలని సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేసారు. త్వరలోనే అఖిలపక్ష కమిటీ ఏర్పరిచి తగు కార్యాచరణ రూపొందించాలని సమావేశం నిర్ణయాలు చేశారు.

తెలంగాణ మేధావుల సంఘం ఆధ్వర్యంలో
అఖిల పక్ష రౌండ్ టేబుల్ సమావేశం
నిజామాబాద్ జిల్లాలో ...వులు, కుంటలు,
నాలల, పార్కుల అక్ర... - నిద్రా ఏర్పాటు
బుధవారం,
11.30

# ఆత్మహత్యలు పరిష్కారం కావు

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** యువకులు, మానసిక అనారోగ్యంతో జీవితంలో ఎదో కొల్పోయమని, క్షనిక ఆవేశంతో ఆత్మహత్యలు చేసుకుంటన్నారని, ఆత్మహత్యలు పరిష్కారం కావని ఐఎంఏ జిల్లా అధ్యక్షులు డాక్టర్ దమోదర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ శ్రీశైలం, ఇండియన్ సైకియాట్రిక్ సొసైటీ తెలాంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ విశాల్ ఆకుల అన్నారు. ప్రపంచ ఆత్మహత్యల దినోత్సవన్ని పురస్కరించుకొని బుధవారం నగరంలోని పాత కలెక్టరేట్ గ్రౌండ్ లో మార్నింగ్ వాకర్స్ కు, రైల్వే స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహిస్తు ప్రయాణికులకు ఆత్మహత్యల నివారణ పైన అవగాహన కల్పిస్తూ కర పత్రాలను పంపణి చెసారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఆత్మహత్య ఆలోచనలు ఉన్నా వారిని కుటుంబ సభ్యులు లేదా మిత్రులు ముందుగానే గుర్తించి వారి భవిష్యత్ గురించి తెలియచేయాలని తెలిపారు. మానసిక ఒత్తిడి, బాధ నుండి విముక్తి చెందాలంటే మంచి పోషకాహారం, ప్రతి రోజు వ్యాయామం, యోగ చేసి మధ్యం మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని అన్నారు. పిల్లలో మానసిక అనారోగ్య సమస్యలు ఉంటె వారి తల్లిదండ్రులు ముందుగా గుర్తించి మానసిక వైద్యులను సంప్రదించి తగిన సూచనలు, సలహాలు తెలుసుకోవడం వలన ఒక నిండు ప్రాణాన్ని కాపాడవచ్చునని అన్నారు. ఇదే విధంగా ముందుందు సామాన్య ప్రజలకు మానసిక ఆరోగ్యంపైన మరిన్ని సేవ కార్యక్రమాలు చెయడానికి ఐఎంఏ ఎల్లవేళలా ముందు ఉంటున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో కొశాదికారి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, సైకియాట్రిక్ సొసైటీ తెలాంగాణ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ వై.శ్రీధర్ రాజు, ఇండియన్ సైకియాట్రిక్ సొసైటీ తెలాంగాణ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ జార్జి రెడ్డి, డాక్టర్ కరుణాకర్, డాక్టర్ చక్రపాణి, జీవన్ రావు, జేసిఐ సభ్యులు తదితరుల పాల్గొన్నారు.

INDIAN MEDICAL ASSOCIATION-NIZAMABAD
IMA TELANGANA STATE MENTAL HEALTH COMMITTEE
WORLD SUICIDE PREVENTION DAY RALLY
JCI
Celebrate JCI WEEK-2024

# 14న నుండి ఖేలో ఇండియా ఉమెన్స్ లీగ్ రోడ్ సైక్లింగ్ పోటీలు

**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :** సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, ఖేలో ఇండియా, కేంద్ర ప్రభుత్వ సహకారంతో తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా సైక్లింగ్ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 14,15వ తేదిలలో నిజామాబాద్ నగరంలో కంఠేశ్వర్ బైపాస్ రోడ్ లో ఖేల్ ఉమెన్స్ లీగ్ రోడ్ సైక్లింగ్ పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా సైక్లింగ్ సంఘం కార్యదర్శి బి.విజయకాంత్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో దక్షిణ భారత దేశంలోని అన్నిరాష్ట్రాల బాలికలు, మహిళలు పాల్గొంటారని, నిజామాబాద్ జిల్లాలో దక్షిణ భారత ఖేలో ఇండియా ఉమెన్స్ లీగ్ పోటీలు జరుగటం మొదటిసారన్నారు. ఉమెన్ ఎలైట్ (19 సంవత్సరాలు ఆపైన 2005కు ముందు), జూనియర్ గర్ల్స్ (17,18 సంవత్సరాలు, (2006 2007 పుట్టిన సంవత్సరం వారు) సబ్ జూనియర్ గర్ల్స్ (2008 నుంచి 2011 మధ్య పుట్టిన వారు) ఆసక్తి గల బాలికలు, మహిళలు ఖేలో ఇండియా ఐడి ద్వారా ఎఆర్ఎస్ఆర్ ద్వారా ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలనన్నారు. ఎంఏఆర్ఐవైయూ ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతి 10 వేలు, రెండవ బహుమతి 6 వేలు, 3వ బహుమతి 4000 నగదు రివార్డు ఇవ్వనున్నట్లు తెలిపారు.

ఆసక్తి గల వారు తమ స్వంత సైక్లింగ్ లో 14న ఉదయం 6 గంటలకు కంఠేశ్వర్ బైపాస్ రోడ్డు రిపోర్టు చేయగలరన్నారు. మరిన్ని వివరాల కోసం తెలంగాణ సైక్లింగ్ సంఘం ప్రధాన కార్యదర్శి విజయకాంత్ సెల్ నం.9912883331కు సంప్రదించాలన్నారు.

# ఓగులపూర్ లో బీజేపీ సభ్యత్వ నమోదు ప్రారంభం

**అక్షర విజేత: చిగురుమామిడి:** దేశ రక్షణ భవిష్యత్తు కోసం తమ పాత్ర ఉండాలంటే భారతీయ జనతా పార్టీ సభ్యత్వం తప్పక పొందాలని బీజేపీ నాయకులు అన్నారుభారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మండల అధ్యక్షులు పైడిపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆద్వర్యంలో చిగురుమామిడి మండలం లో 154 బూత్ ఓగులాపూర్ గ్రామం లో సభ్యత్వ నమోదు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి హాజరై మాట్లాడుతూ దేశ రక్షణ,భవిష్యత్తు దృష్ట్యా తప్పకుండా బీజేపీ సభ్యత్వం తీసుకోవాలని కోరారు తద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వం బలపరుస్తూ భారతదేశాన్ని ప్రపంచలోనే అగ్రస్థానం తీసుకువెళ్ళడానికి మన సభ్యత్వం తోడ్పడుతుందన్నారు.కాబట్టి మండలంలోని అన్ని వర్గాల ప్రజలు బండి సంజయ్ కి భారీ మెజార్టీ ఇచ్చి ఎంపీ గా గెలిపించమో అదేవిధంగా బీజేపీ సభ్యత్వం తీసుకోని నరేంద్ర మోదీ కి అండగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్,సభ్యత్వ నమోదు కన్వీనర్ అచ్చ రవీందర్, కో కన్వీనర్ లు కంది శంకర్,పడాల శ్రీనివాస్,కార్యదర్శులు బుర్ర శ్రీనివాస్,కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,బూత్ అధ్యక్షులు కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,బొమ్మగోని మధుసూదన్,కూన ముత్తయ్య,నడిగొట్టు కిరణ్,ముత్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డి

**అక్షర విజేత మహేశ్వరం**మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం దావూద్ గుడా గ్రామానికి చెందిన 5 గురికి సీఎం రిలీఫ్ ఫండ్ రావడం జరిగింది వారికి మహేశ్వరం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి,చేతులు మీందగా ఇప్పించడం జరిగింది లబ్ధి పొందినవారు ఆర్ రుక్మన్ నాయక్ మాత్రు, మూడవత్ పన్ని, రత్లవత్ కమలమ్మ ,కి రావడం జరిగింది కార్యక్రమంలో పాల్గొన్నవారు ముడవత్ దంసింగ్ ఆర్.దాసు నాయక్ వి.రమేష్ నాయక్ ఆర్. రమేష్ నాయక్ ఆర్.తేజ నాయక్ యం గణేష్ నాయక్ ఆర్. శ్రీనివాస్ నాయక్ పాల్గొన్నారు

Shot on OnePlus

# బాధిత కుటుంబాల పరామర్శ

**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజవర్గంలోని మోర్తాడ్ మండలంలో పలు గ్రామాలలో బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోహన్ రెడ్డి పర్యటించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. మండల కేంద్రమైన మోర్తాడ్ ఎస్సీ, బీసీ, కాలనీలో గల నివాసం ఉంటున్న మోర్తాడ్ మండల ఎన్.ఎస్.యు.ఐ అధ్యక్షులు నిరాజ్ తండ్రి అనారోగ్యంతో హాస్పిటల్కు చేరి ఇంటికి రావడంతో ఈ విషయం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి సందర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మండలంలోని ధర్మోరా గ్రామంలో పలు బాధిత కుటుంబాల వద్దకు వెళ్ళి పరామర్శించారు. ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గిర్మాజీ గోపి, మోర్తాడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుప్పల అశోక్, మండల కిషన్ కేత్ అధ్యక్షులు బూత్ పురం మహిపాల్, మాజీ ఎంపీపీ గిర్మాజి లడ్డు గంగాధర్, బద్దం రాజశేఖర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ చౌక్కా గంగారెడ్డి, కుకునూరు భూమారెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యాన్ని పట్టుకున్నఅధికారులు

**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**కాగజ్ నగర్ మండలం కోసిని గ్రామ సమీపంలో అక్రమంగా మహారాష్ట్రకు తరలిస్తున్న 45 క్వింటాల రేషన్ బియ్యాన్ని కరీంనగర్ విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పట్టుకున్నారు. ముగ్గురిపై కేసు నమోదు చేసి ఐచర్ వ్యాన్ సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వ రేషన్ బియ్యం నిల్వచేసి రవాణా చేసిన, అమ్మిన అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అక్షర విజేత

## గణేష్ నగర్ లో భక్తులకు అన్నదానం

**అక్షరవిజేత,చొప్పదండి:**చొప్పదండి పట్టణంలోని గణేశ్ నగర్ లో భక్తులకు అన్నదానం నిర్వహించారు ఈ కార్యక్రమం కు మునిసిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ భూమరెడ్డి కమిటీ నిర్వకులు పెంటి భూమయ్య కొక్కుల రాంమోహన్ రాంచంద్రం నారాయణ గౌడలక్ష్మయ్య కస్తూరి శుభ శుభశేఖర్ వెంకటేశం చెటిపెల్లి నరెందర్ బాలి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## చేప పిల్లల సరఫరా అనుమతుల జారీకి చర్యలు

### జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ దాసరి వేణు

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:**-జిల్లాలో చేప పిల్లల సరఫరాకు అనుమతులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కొనుగోలు కమిటీ చైర్ పర్సన్ జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ దాసరి వేణు అన్నారు బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టర్ రేట్ భవన సముదాయంలో గల జిల్లా అదనపు కలెక్టర్ ఛాంబర్ లో చేప పిల్లల సరఫరా కొరకు నిర్వహించిన టెండర్ ను తెరిచారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ చేప పిల్లల సరఫరా కొరకు నిర్వహించిన టెండర్ ప్రక్రియలో 4 బిడ్డర్లు పాల్గొనగా 2 అర్హత కలిగిన వారి బిడ్ తెరవడం జరిగిందని త్వరలో వారి అర్హతను బట్టి చేప పిల్లల సరఫరాకు అనుమతి మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు

## విశ్వబ్రాహ్మణ వీధిలో అన్నదాన కార్యక్రమం

**అక్షరవిజేత,చొప్పదండి:**చొప్పదండి పట్టణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పట్టణంలోని విశ్వ బ్రాహ్మణ వీధిలో 23 వ వార్షికోత్సవం సందర్భంగా బుదవారం రోజున వినాయకుని మండపం మున్సిపల్ ఛైర్పర్సన్ గుర్రం నీరజ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతే కాకుండా అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, పిల్లలు, ప్రజలు పాల్గొన్నారు.

# గురుకులంలో నీటి కష్టాలు

### శుద్ధ నీటి యంత్రాలు లేక బోరు నీళ్లు తాగుతున్న విద్యార్థులు



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:**-తిర్యాణి మండలంలోని గిరిజన గురుకులం లోనీటి కష్టాలు తో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు గురుకులం భవనం మండలంలోని చింతపల్లి పంచాయతీ పరిధిలోని నాయక గూడా గ్రామంలో నీ గుట్టకు అనుకొని ఉండగా అక్కడ పలుమార్లు బోర్ వెల్ వేసేందుకు ప్రయత్నించిన నీళ్లు పడడం లేదు దీంతో పక్కనే ఉన్న నాయక గూడా గ్రామం లోని బోర్ వెల్ కు మోటార్ బిగించి పైప్ లైన్ ద్వారా నీటి సరఫరా చేస్తున్నారు అయితే గురుకులంలో 550 మంది విద్యార్థులు విద్యనభ్యస్తుండగా వారికి బోర్వెల్ ద్వారా అందించే నీరు సరిపోవడం లేదు దీనికి తోడు కరెంటు పోయిన సమయంలో నీటి సరఫరా లో అంతరాయం ఏర్పడుతుండడంతో విద్యార్థులు కాలకృత్యాలను తీసుకోవడానికి అష్ట కష్టాలు పడుతున్నారు అంతేకాకుండా పాఠశాలలో ఆరో ప్లాంట్ లేకపోవడంతో బోర్వెల్ నీటిని విద్యార్థులు తాగడానికి కాళ్లకృత్యాలు తీర్చుకోవడానికి ఉపయోగిస్తున్నారు. అంతేకాకుండా గురుకులంలో అదనపు తరగతులనిర్మాణం కోసం ఇటీవల పనులు చేపట్టారు అయితే పనులు చేపట్టే క్రమంలో భారీ వాహనాలు గురుకులంకు రావడంతో పెద్దపెద్ద గుంతలు ఏర్పడ్డాయి ఈ గుంతలలో ప్రస్తుతం నీరు నీలో ఉండడంతో దోమలలు అభివృద్ధి చెందుతున్నాయి దీంతో గురుకులంలోని విద్యార్థులకు విష జ్వరాలు వ్యాపించాయి నాయక గూడా గ్రామంలో రెండే బోర్వెల్ ఉండగా ఒక బోర్డును గురుకుల కు వినియోగిస్తున్నారు దీంతో ఆ గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు బోర్ వెల్ మరమ్మత్తులు గురైతే ఇబ్బందులు ఎదుర్కొంటామని గ్రామస్తులు వాపోతున్నారు ప్రభుత్వం గిరిజనుల విద్య పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు చెబుతున్న క్షేత్రస్థాయిలో విద్యార్థుల సమస్యల ను పరిష్కరించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి వీలైనంత త్వరగా నీటి సమస్యను తీర్చి నీటి కష్టాలు లేకుండా చూడాలని విద్యార్థులు వేడుకుంటున్నారు



## కంగ్టి మాజీ జెడ్పిటిసి ని పరామర్శించిన ఖేడ్ మాజీ ఎమ్మెల్యే యం.భూపాల్ రెడ్డి

**అక్షరవిజేత,కంగ్టి** :సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలం పరిధిలోని జంగి గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి రాజు పటేల్ గారు అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు తాజా మాజీ జడ్పిటిసిలు ఆంజనేయులు సేట్, నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీలు అంబాజీరావు,దత్తు రావు, విట్టల్ రావు, అంజయ్య సాగర్ నాయకులు బాలు పటేల్, శివాజీ రావు, శంకర్, కిష్టయ్య, శంకర్, మున్నా, సాయిలు తదితరులు ఉన్నారు.

## వివిధ మండపాల గణేష్ పూజల్లో పాల్గొన్న కేఎల్ఆర్

**అక్షర విజేత మహేశ్వరం** కందుకూరు మండలం వివిధ గ్రామాలలో రచులురు, లెమూర్ గ్రామం లో మంచాల భాస్కర్ ఆహ్వానం మేరకు గోల్డెన్ యూత్ ఆధ్వర్యంలో గణేష్ పూజ కు అన్నదానం కార్యక్రమనికి ముఖ్య అతిధిగా మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే కిచ్చేనా గారి లక్ష్మ రెడ్డి, విచ్చేసినారు, ఈ సందర్బంగా మాట్లాడుతూ పంటలు సమృద్ధి గా పండి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకోవడం జరిగింది ఈ కార్యక్రమం లో మాజీ జడ్పిటిసి బొక్క జంగారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కోరుప్రోలు రాణా ప్రతాప్ రెడ్డి,మండల్ కో ఆర్డినేటర్ మొహమ్మద్ అఫ్జాల్ బేగ్,ముల హన్మంత్ రెడ్డి, ఢిల్లీ శ్రీధర్ ముదిరాజ్, కంబాల పల్లి విష్ణు వర్ధన్ రెడ్డి అఖిల్, రహీమ్, గూడూరు రవీందర్ రెడ్డి,ముల ఇంద్ర రెడ్డి,గూడూరు మధుకర్ రెడ్డి,గుల్వి దేవేందర్ ఎలుక సుధాకర్ రెడ్డి, బావి రెడ్డి,చిత్తరి లక్ష్మయ్య,మంచాల దర్శన్,కిషన్, మంచాల వెంకటయ్య, కత్తుల సైదులు గంగరి. జంగయ్య జైత్వరం నర్సింహా, మంచాలా రాములు దప్పు నర్సింహా మంచాల యాదయ్య, చింతకింది విక్రమ్, చింతకింది రాములు, మంచాల దేవేందర్, బుడ్డా మైసయ్య, మంచాల శంకరయ్య,శేఖర్, యాచారం భాస్కర్ ముచర్ల మహేందర్, ఇమిడి పోచయ్య, గుల్వి రవీందర్ పాల్గొనరు .

## కెసిఆర్ కాలనీ వినాయక ఉత్సవ సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**అక్షర విజేత గజ్వేల్** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కెసిఆర్ కాలనీ వినాయక ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి మండపంలో బుధవారం కాలనీవాసులు ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మూడవసారి మట్టి వినాయకుడికి పూజలు చేయడం సంతోషంగా ఉందని,అందరూ ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో ఉండాలని వినాయకుడిని పూజించారు. ఈ కార్యక్రమంలో కెసిఆర్ కాలనీ వినాయక ఉత్సవ సమితి,కాలనీవాసులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# ఆర్టీసీ సిబ్బందిని అభినందించిన సజ్జనార్

**హైదరాబాద్, సెప్టెంబర్ 11,** ఆర్టీసీ సిబ్బంది కేవలం మనల్ని గమ్యస్థానాలకు చేర్చడమే కాదు, అవసరమైతే ఓ కుటుంబసభ్యుడిలా ప్రయాణికులను ఆదుకుంటారని ఇటీవల జరిగిన ఘటన నిరూపించింది. బస్సులో ప్రయాణిస్తున్న ఓ బాలుడికి అకస్మాత్తుగా ఛాతీలో నొప్పి రావడంతో సకాలంలో స్పందించి ఆర్టీసీ డ్రైవర్లు సమపర్యలు చేయడంతో ప్రాణాపాయం తప్పింది. ఈ ఘటనపై టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ స్పందించారు. ఆర్టీసీ యాజమాన్యం తరఫున విద్యార్థి ప్రాణాలు కాపాడిన తమ సిబ్బందిని సజ్జనార్, మరికొందరు ఉన్నతాధికారులతో కలిసి సన్మానించారు.బస్సులో గుండె నొప్పితో బాధపడుతున్న విద్యార్థికి సకాలంలో వైద్య సాయం అందించిన తమ సిబ్బందిని తెలంగాణ ఆర్టీసీ యాజమాన్యం అభినందించింది. బైంసా డిపోనకు చెందిన కండక్టర్ జి.గంగాధర్, అద్దె బస్సు డ్రైవర్ బి.గంగాధర్‌ను హైదరాబాద్ బస్ భవన్ లో బుధవారం ఉన్నతాధికారులతో కలిసి ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఘనంగా సన్మానించారు. ఆర్టీసీ సిబ్బందికి నగదు బహుమతులు సైతం అందజేశారు.సెప్టెంబర్ 9న బైంసా నుంచి నిర్మల్‌కు బస్సు వెళ్తోంది. దిలావర్‌పూర్ వద్దకు రాగానే 12 ఏళ్ల విద్యార్థి కిరణ్‌కు ఒక్కసారిగా గుండె నొప్పి వచ్చింది. ఈ విషయాన్ని గమనించిన కండక్టర్ జి.గంగాధర్ అప్రమత్తమై బస్సును పక్కకు ఆపాలని సూచించారు. డ్రైవర్ బి.గంగాధర్‌తో కలిసి బాలుడు కిరణ్‌కు ప్రాథమిక చికిత్స అందించారు. సీపీఆర్ చేశారు. అనంతరం కిరణ్‌ను ఆర్టీసీ బస్సులోనే సమీపంలో ఉన్న నర్సాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. సకాలంలో ఆస్పత్రికి తీసుకురావడంతో విద్యార్థి కిరణ్‌కు ప్రాణాప్రాయం తప్పిందని డాక్టర్లు తెలిపారు.సమయస్ఫూర్తితో వ్యవహరించి 12 ఏళ్ల విద్యార్థి ప్రాణాలను కాపాడిన కండక్టర్ బి.గంగాధర్, డ్రైవర్ బి.గంగాధర్ లను ఈ సందర్భంగా ుఉూఖీఅ ఎండీ సజ్జనార్ మెచ్చుకున్నారు. ఆపద సమయంలో సేవాతర్పరతను ఆర్టీసీ సిబ్బంది చాటుతుండటం గొప్ప విషయమని కొనియాడారు. ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చడంతో పాటు.. ఆపద సమయంలో తాము ఉన్నామని భరోసా కల్పించినందుకు సిబ్బందిని ఆయన అభినందించారు. ఆర్టీసీ సీవోవో డాక్టర్ రవిందర్, జాయింట్ డైరెక్టర్ అపూర్వరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మునిశేఖర్, ఫైనాన్స్ అద్వ?జర్ విజయపుష్ప, బైంసా డిపో మేనేజర్ హరిప్రసాద్, చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ శ్రీదేవి, చీఫ్ పర్సనల్ మేనేజర్ ఉషాదేవి, పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ కామెంట్స్ పై కిషన్ ఫైర్

**శ్రీనగర్, సెప్టెంబర్ 11,** కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విరుచుకుపడ్డారు. దేశంలో ఏం జరుగుతుందో రాహుల్ గాంధీకి అవగాహన లేదన్న కిషన్ రెడ్డి, జమ్మూ కాశ్మీర్ పవర్ పరిస్థితి గురించి ఆయనకు తెలియదన్నారు. ప్రస్తుతం 18,000 మెగావాట్ల జలవిద్యుత్‌ను ఉత్పత్తి చేయడానికి జమ్మూ కాశ్మీర్‌కు అద్భుతమైన సామర్థ్యం ఉందని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ అతని ముందున్న 3 తరాల ప్రధానులకు ఈ విషయం తెలుసన్నారు.స్వాతంత్ర్యానంతరం జమ్మూ కాశ్మీర్ రాష్ట్ర ప్రభుత్వం 1,197 మెగావాట్ల విద్యుత్‌ను మాత్రమే అందించిందన్నారు. మోదీ ప్రభుత్వం 2025-26 నాటికి మరో 3,014 మెగావాట్ల సామర్థ్యాన్ని పెంచుతున్నట్లు కిషన్ రెడ్డి ప్రకటించారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో, జమ్మూ అండ్ కాశ్మీర్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా విద్యుత్ కొనుగోళ్లపై రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ. 9,500 కోట్లు ఖర్చు చేయాల్సి వచ్చింది. జమ్మూ కాశ్మీర్ విద్యుత్ లోటు 2018-19లో 17.8% నుండి 2023-24 సంవత్సరంలో 7.5%కి తగ్గించడం జరిగిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గుర్తు చేశారు.రాహుల్ గాంధీ ఎన్నికల టూరిస్ట్‌గా అభివర్ణించిన కేంద్ర మంత్రి, ఎన్నికల సమయంలో అతను ప్రచారం చేస్తాడు, సందర్భం, వాస్తవాలు లేకుండా చెత్తను చిమ్ముతాడు. ఆపై వెళ్లిపోతాడు. అ తర్వాత జరిగే పరిణామాలకు స్థానికనేతలు తలలు పట్టుకోవలసి వస్తుందన్నారు. ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ జమ్మూ కాశ్మీర్ ఎన్నికల సందర్భంగా చేసిన వ్యాఖ్యలను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ ఓడినంత మాత్రాన దేశంలో ప్రజాస్వామ్యం లేదని.. దేశ ప్రతిష్టకు భంగం వాటిల్లేలా.. ఇంగితం లేకుండా రాహుల్ మాట్లాడటం తగదని కిషన్ రెడ్డి అన్నారు. ఇటీవల అమెరికా పర్యటనకు వెళ్లిన రాహుల్ గాంధీ విదేశీ గడ్డపై భారత్ ప్రతిష్టను దిగజార్చడం ద్వారా మరోసారి తన దురుసు ప్రవర్తనను ప్రదర్శించారని కేంద్ర మంత్రి మండిపడ్డారు. భారత్‌కు వ్యతిరేకంగా పనిచేస్తున్న దేశ వ్యతిరేక శక్తులతో సమావేశమవుతున్న.. రాహుల్ వ్యవహారశైలి సరికాదన్నారు.అంత ముందు, జమ్మూ కాశ్మీర్‌లో కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రచారం చేయడానికి వచ్చిన రాహుల్ గాంధీ ఎన్నికల ర్యాలీలో మాట్లాడుతూ, జమ్మూ కాశ్మీర్ దేశంలోని మిగిలిన ప్రాంతాలకు విద్యుత్‌ను అందజేస్తుండగా, జమ్మూ కాశ్మీర్ నివాసితులు దేశంలోని మిగిలిన ప్రాంతాల కంటే ఎక్కువ చెల్లిస్తున్నారని అన్నారు. దీంతో ఆయన వ్యాఖ్యలను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రంగా తప్పుబట్టారు. గత దశాబ్ద కాలంగా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలోని భారత ప్రభుత్వం జమ్మూ కాశ్మీర్‌లో యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ సామర్థ్యాన్ని పెంచిదన్నారు. 2025-26 నాటికి మరో 3,014 మెగావాట్ల సామర్థ్యం పెరగనున్నట్లు కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. 2026 నాటికి, జమ్మూ కాశ్మీర్‌లో ఏటా మొత్తం 10,614 మిలియన్ యూనిట్ల శక్తి ఉత్పత్తి చేయడం జరుగుతుందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ పూర్తిగా అవగాహన లేమితో అబద్ధాలు, అర్ధసత్యాలు చెబుతూనే ఉన్నారు. అధికారంపై అతని జ్ఞానం కూడా ఇదే విధమైన అవగాహనా రాహిత్యాన్ని ప్రతిబింబిస్తుందని కిషన్ విరుచుకుపడ్డారు.

రాహుల్ కి కామన్ అయిపోయింది

లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలో చేసిన వ్యాఖ్యలు జాతీయ రాజకీయాలను మళ్లీ హీటెక్కించాయి. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న రాహుల్ గాంధీ వరుస కార్యక్రమాల్లో పాల్గొంటూ పలు వ్యాఖ్యలు చేస్తున్నారు.. వాషింగ్టన్ డీసీలోని నేషనల్ ప్రెస్ క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రజాస్వామ్యం, భారతీయ జనతా పార్టీ తీరు, ఆర్ఎస్ఎస్, ఎన్నికలు, రిజర్వేషన్ల గురించి మాట్లాడారు. గత పదేళ్లలో భారతదేశ ప్రజాస్వామ్యం విచ్ఛిన్నమైందని, కానీ ప్రస్తుతం దానిని తిరిగి నిలబెట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయంటూ వివరించారు. అయితే.. అమెరికాలో రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై హోం మంత్రి అమిత్ షా మండిపడ్డారు. దేశవ్యతిరేక మాటలు మాట్లాడటం, దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని చూసే శక్తులకు అండగా నిలవడం రాహుల్ గాంధీకి, కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా విమర్శించారు. విదేశీగడ్డపై భారత వ్యతిరేక వ్యాఖ్యలు చేయడం ద్వారా దేశానికి చేటు కలిగిస్తున్నారని ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు.గాంధీ విదేశీ గడ్డపై భారతదేశానికి వ్యతిరేకంగా మాట్లాడుతూ దేశ భద్రత, మనోభావాలను దెబ్బతీస్తున్నారన్నారు.. భాషపరంగా, ప్రాంతంపరంగా, మతపరంగా విభజన మాటలు మాట్లాడటం రాహుల్ గాంధీ విభజన ఆలోచనను తెలియజెప్తోందని అమిత్ షా విమర్శించారు. రిజర్వేషన్ల గురించి రాహుల్ చేసిన వ్యాఖ్యలనూ అమిత్ షా తప్పుబట్టారు. దేశంలో రిజర్వేషన్‌ను రద్దు చేయాలనే ఉద్దేశంతో రాహుల్ గాంధీ మరోసారి కాంగ్రెస్ రిజర్వేషన్ వ్యతిరేక ముఖాన్ని దేశం ముందు తీసుకొచ్చారన్నారు. మనస్సులోని ఆలోచనలు ఎల్లప్పుడూ ఏదో ఒక రూపంలో బయటపడుతుంటాయి.. బీజేపీ ఉన్నంత కాలం రిజర్వేషన్‌ను ఎవరూ ముట్టుకోలేరని, దేశ సమైక్యతతో ఎవరూ ఆడుకోలేరని రాహుల్ గాంధీకి చెప్పాలనుకుంటున్నానంటూ అమిత్ షా స్పష్టంచేశారు.జమ్మూ కాశ్మీర్‌లో ఏఐఔఅ దేశ వ్యతిరేక, రిజర్వేషన్ వ్యతిరేక ఎజెండాకు మద్దతు ఇవ్వడం ద్వారా దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీస్తున్నారని అమిత్ షా ఆగ్రహం వ్యక్తంచేశారు.

## గంజాయి పై ఉక్కు పాదం

**హైదరాబాద్**యువత ప్రాణత్యాగాలతో తెలంగాణ సాధించుకున్నాం. తెలంగాణ వచ్చినా గత తొమ్మిదేళ్లలో నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేరలేదు. బుధవారం జరిగిన పోలీస్ అకాడమీలో పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమంలో అయన పాల్గొన్నారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రజల మద్దతుతో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే 30వేల ఉద్యోగాలను భర్తీ చేశాం. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను ప్రక్షాళన చేశాం. గ్రూప్ 2 పరీక్ష వాయిదా వేసి నిరుద్యోగులకు అనుకూలంగా నిర్ణయం తీసుకున్నాం. తెలంగాణలో నిరుద్యోగ యువకులు ఉత్సాహంతో పరీక్షలకు సిద్ధం అవుతున్నారు. వ్యసనాలకు బానిసలైన కొంతవ ంది... డ్రగ్స్, గంజాయి, సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు. డ్రగ్స్ పై ఉక్కు పాదం మోపాలి. మీ అందరిని చూస్తోంటే తెలంగాణ డ్రగ్స్ రహితంగా మారుతుందన్న నమ్మకం కలుగుతోంది. ఇది ఉద్యోగ బాధ్యత కాదు.. ఇది భావోద్వేగం. తెలంగాణను పునర్నిర్మించి, భవిష్యత్ తరాలకు బాటలు వేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.

# కారును ఆవిష్కరించిన్ రూరల్ ఎమ్మెల్యే

**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :** నగరంలోని హైదరాబాద్ రోడ్డులో వెంకటేశ్వర ఏజెన్సీ ఆద్వర్యంలో టాటా మోటర్స్ కార్వ్ కార్లను నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ బార్ కౌన్సిల్ మెంబర్ రాజేంధర్ రెడ్డి, ఏజేన్సీ మేనేజింగ్ డైరెక్టర్ మహిపాల్ జయశ్రీ, జనరల్ మేనేజర్ పత్త శారదా, సెల్స్ మేనేజర్ గోపి, ఏసిసి మనోజ్, టిఎస్ఎం కార్తీక్, డిటిఓ దుర్గప్రమీలా, కష్టమర్లు పాల్గొన్నారు.

# గణనాధుని నిమ్మజనంకు ఏర్పాట్లు..

**అక్షర విజేత బచ్చన్నపేట :**బచ్చన్నపేట మండలం కేంద్రం లోని గణేష్ విగ్రహాల నిమజ్జనం చేయడానికి సి ఐ ఏం.సాయి రమణ నర్మెట్ట తో పాటు ఎస్ ఐ సతీష్ బచ్చన్నపేట మరియు ఏం ఆర్ ఓ,ఏం పీ డి ఓ, బచ్చన్నపేట గ్రామస్తులతో కలిసి గణేష్ విగ్రహాల నిమర్జనం కేంద్రం అయిన గుడి చెరువును సందర్శించి తగు ఏర్పాట్లు మరియు భద్రతా చర్యలపై చర్చించి పరిశిలిచండం జరిగింది.గణేష్ నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ప్రజలకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది,అవసరమైతే బందోబస్తు కూడా ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగింది.

# పనులు తొందరగా పూర్తి చేయాలి

ఎమ్మెల్యే సత్యం

**అక్షర విజేత మల్యాల కొండగట్టు**మల్యాల మండలం సర్వాపూర్ గ్రామం నుండి బల్వంతపూర్ కు వెళ్లే ప్రధాన రహదారి భారీ వర్షాలకు గుంతలు ఏర్పడి బురదమయంగా మారి ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బల్వంతపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు స్థానిక ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం దృష్టికి తీసుకువెళ్లగా స్పందించిన ఎమ్మెల్యే బుధవారం పాడైన రహదారిని పరిశీలించారు.ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారం రోజుల్లోగా పనులు ప్రారంభించి తొందరగా పూర్తి చేయాలని ఆర్అండ్ బి అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో దొంగ ఆనందరెడ్డి,దారం ఆది రెడ్డి,బత్తిని శ్రీనివాస్,మ్యాక లక్ష్మణ్,అగంతం వంశీధర్,రామ్ లింగారెడ్డి,నక్క అనిల్ అధికారులు నాయకులు పాల్గొన్నారు.